నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 03, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## సర్వాయి పాపన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

16వ పేజీలో..

# కడవెండి.. కన్నీటి వీడ్కోలు

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన రేణుక









- అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు
- విప్లవజోహార్లు అర్పించిన ప్రజాపార సంఘం నేతలు
- యాదాద్రిభువనగిరి జిల్లాకు వీడదీయరాని బంధం
- పురిటిగడ్డపైనే చివరి అంతిమ యాత్ర
- దేశ నలుమూలల నుంచి తరలి వచ్చిన సానుభూతిపరులు
- కడసారి చూపు కొరకు తండోపతండాలుగా వచ్చిన జనం

**భువనగిరి, ప్రభాతవార్త :** ఆపరేషన్ కగార్ పేరిట కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పోలీసుదాడుల్లో దండకారణ్యం స్పెషల్‌జోన్ కమిటీ నాయకురాలు గుమ్మడివెల్లి రేణుక అలియాస్ భాను, మిడ్కో, దమయంతి, చెయితె, సరస్వతి అమరులయ్యారు. ఆమె స్వస్థలం జనగామ జిల్లా దేవరప్పుల మండలం కడవెండి గ్రామం. వృత్తిరీత్యా ఆమె తండ్రి ఉపాధ్యాయ వృత్తి చేపట్టినప్పటికి యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో స్థిరపడ్డాడు. ఆమె ఓనమాలు కడవెండిలో నేర్చుకుని ప్రాథమిక విద్యను మోత్కూరులో పూర్తి చేసింది.

2 లో..

## చట్టాలకు లోబడి నడుచుకునేలా అవగాహన

16వ పేజీలో..

- ప్రజల రక్షణ కోసమే పోలీస్ ఉద్దేశాన్ని వివరించిన ఎస్పి నరసింహ
- జిల్లాలో ప్రతిష్టాత్మకంగా పోలీస్ ప్రజా భరోసా ప్రారంభం



# ఇక టీచర్లకు.. టార్గెట్

## విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించాలి

- ఎక్కువ మందిని చేర్పిస్తే పాయింట్స్
- వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ
- ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ
- కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్న జిల్లా అధికారులు
- ప్రయోజనం చేకూర్చని బడిబాట
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1314 ప్రాథమిక, 206 ప్రాథమికోన్నత, 617 ఉన్నత పాఠశాలలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై దృష్టి సారించింది. విద్యా వ్యవస్థలో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెడుతూ అమలు చేస్తుంది. కనీస సౌకర్యాలను కల్పించడంతోపాటు ఆంగ్ల మాధ్యమాన్ని కూడా అమలుచేస్తుంది. విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే. అంతేకాకుండా కంప్యూటర్ పై అవగాహన పెంచే కార్యక్రమాలను కూడా అందించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పద్ధతిలో విద్యాబోధన చేయించేలా పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్స్ ను కూడా ప్రారంభించారు.



2 లో..

## బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఏప్రిల్ 2**

ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణలో తీసుకోని విజయవంతం చేసేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందువల్ల సంఘాల ప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రంగం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ముందుగా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ జయంతిల సందర్భంగా పారిశుధ్యం, డెకరేషన్ , టెంట్లు, ఇతర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

2వ పేజీలో..



## కడవెండి కన్నీటి వీడ్కోలు

**(మొదటి పేజీ తరువాయి..)**

తదానంతరం ఉన్నత విద్యను జనగామ, తదితర ప్రాంతంలో కొనసాగించింది. ఉన్నత విద్యకోసం సొంత ప్రాంతాన్ని వీడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి వెళ్ళింది. అక్కడ ఆమె ఒక విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రాన్ని అభ్యసిస్తూనే నక్సల్స్ ఉద్యమాలకు ఆకర్షితు లైంది. నక్సల్స్ సిద్ధాంతాలకు ఆకర్షితురాలైన రేణుక ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. రేణుక బాల్యం కడవెండిలో గడిచినప్పటికి పెరిగింది మాత్రం యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో. మోత్కూరులో ఓ ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసించిన రేణుక తరగతి గదిలో చాలా అమాయకతత్వంగా ఉండేది. తోటి విద్యార్థులతో ఆమె ఎంతో స్నేహపూర్వకంగా మెలిగినప్పటికి అభ్యుదయ భావాజలాలు కనపడలేదు. తదానంతరం జరిగిన పరిస్థితుల్లో నక్సల్స్ ఉద్యమంలో చేరిన రేణుక ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ అక్కడి ఆదివాసీ ప్రజానీకం అణగదొక్కపడుతున్న వైనంపై తమ రచనల , కథల ద్వారా చైతన్యం చేసే పనిలో నిమగ్నమయ్యారు. నక్సల్స్ దళాల్లో పనిచేస్తున్న సందర్భంలో మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డి అలియాస్ మహేష్‌ను వివాహం చేసుకుంది. పెండ్లి చేసుకున్న రెండు సంవత్సరాల్లోనే పోలీసులు జరిగిన



ఎన్‌కౌంటర్‌లో భర్త సంతోష్‌రెడ్డి అమరుడయ్యాడు. అయినప్పటికి రేణుక నమ్మిన సిద్ధాంతం కోసం జనజీవన స్రవంతిలో కలవకుండా విప్లవబాటలోనే పయనించారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని దళంలో కొనసాగుతూనే గిరిజన ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై జరిగిన ప్రతిఘటన ఉద్యమాల్లో రేణుక చురుకైన పాత్ర పోషించారు. అక్కడి ఆదివాసీ గిరిజన నాగరిక జీవనంపై పూర్తి అవగాహన ఉన్న రేణుక వాళ్లల్లో ఒకరిగా మెదిలారు. ఆదివాసీల జీవన విధానాన్ని ప్రతిబింబించే అంశాలపై ఆదివాసీ బాషలోనే రచనలు, కథలు కూడా రాసారు. అయితే ఆదివాసీలకు రాజ్యాంగం ప్రకారం దక్కాల్సిన హక్కుల కోసం తమ రచనల ద్వారా అక్కడి ప్రజల్లో చైతన్యం నింపారు. కొండ కోనల్లోని ఆదివాసీ గూడెంలోని జనాలతో మమేకమై తమ పాట, మాట రచనలతో అడవి బిడ్డల్లో అభ్యుదయ భావాలను పురిగొల్పారు. మావోయిస్టు ప్రభల్యాన్ని తుదముట్టించాలనే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ పేరిట జరిగిన పోలీసుల దాడుల్లో గత నాలుగు రోజుల క్రితం రేణుక నేలకొరిగారు.

**-విగతజీవిగా కడవెండికి ...**

బాల్యదశలో కడవెండిని విడిచిపెట్టిన రేణుక తిరిగి విగతజీవిగానే పురిటిగడ్డకు మంగళవారం తెల్లవారుజామున చేరింది. తొలుత విద్యకోసం ఉన్న ఊరిని వదిలి ఆంధ్ర ప్రాంతానికి వెళ్ళి ఆమె ఊరితో పాటే కుటుంబానికి దూరం అయ్యింది. మూడు దశాబ్ధాలకు పైచిలుకు నక్సల్స్ ఉద్యమాలకు ఆకర్షితులై దళంలో చేరిన రేణుక ఏనాడు జనజీవన స్రవంతిలో కలువకపోవడమే కాకుండా నమ్మిన సిద్ధాంతాల కోసం చివరకు కుటుంబసభ్యులకు కూడా దగ్గర కాలేకపోయారు. ఎప్పుడో 30 యేండ్ల క్రిందట ఊరు విడిచి వెళ్ళిన రేణుక నక్సల్స్ ఉద్యమంలో చేరి పోలీసు తూటాలకు బలై విగత జీవిగా చేరింది. ఎన్‌కౌంటర్‌లో ఆమె చనిపోయిందన్న అధికారిక ప్రకటన వచ్చేంత వరకు రేణుక ఎక్కడుందో అటు కడవెండి గ్రామస్తులకు, ఇటు కుటుంబసభ్యులకు సమాచారం తెలియదు. దీంతో కడసారిగా ఉద్యమ పోరుబాటలో అమరులైన రేణుకను చూసేందుకు దేశనలుమూలల నుంచి సానుభూతిపరులు, అభ్యుదయవాదులు, ప్రజాపౌరహక్కుల నేతలు, ప్రజాప్రతినిధులు, తండోపతండాలుగా తరలి వచ్చారు. చివరిసారిగా విప్లవ జోహార్ల నడుమ కడవెండి గ్రామానికి సమీపంలో గల బిక్కేరు వాగులో అంత్యక్రియలు నిర్వహించారు.

## ఇక టీచర్లకు టార్గెట్

**(మొదటి పేజీ తరువాయి..)**

వచ్చే విద్యా సంవత్సరం నుండి 50 విద్యార్థులు మించిన ప్రతి ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లు అందజేసేందుకు ప్రభుత్వము నిర్ణయించి విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేసింది. జూన్ 1 నుంచి అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వము ముందుకు సాగుతుంది. ఈ క్రమంలోనే కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు నిర్ణయించింది. వచ్చే విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరగాలని ఉద్దేశంతో వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు సరికొత్త పరీక్ష పెట్టేందుకు ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. వేసవి సెలవుల్లో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థు లను పాఠశాలల్లో చేర్పించేందుకుగాను టార్గెట్ పెడుతున్నారు. ఏ ఉపాధ్యాయుడైతే ఎక్కువ మంది విద్యార్థులను చేర్పిస్తారు వారికి పాయింట్స్ కూడా ఇవ్వనున్నారు. సర్వీస్ రికార్డుల్లో చేర్చి పదోన్నతులు, బదిలీలలో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ మేరకు వేసవి సెలవుల్లో విద్యాశాఖ అధికారులు శిక్షణా కార్యక్రమాలను ఇచ్చేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు ప్రభుత్వం ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేసింది. వేసవి సెలవుల్లో విద్యార్థుల కోసం ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో తిరగాల్సి ఉంటుంది. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి విద్యార్థులను కలిసి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ముందుగా వేసవిలో శిక్షణ శిబిరాలను నిర్వహిస్తారు. శిక్షణలో ఉపాధ్యాయులకు విద్యార్థులను ఏ విధంగా పాఠశాలలకు రప్పించాలి విద్యార్థుల సంఖ్యను ఎలా పెంచాలి తదితర అంశాలపై పూర్తిస్థాయి అవగాహన శిక్షణలో కల్పించనున్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలలు ప్రారంభం కాగానే బడిబాట నిర్వహిస్తున్నారు. ఆశించిన ఫలితాలు రావడం లేదు. దీంతో ఏమి చేయాలి అర్థం కాక ప్రభుత్వము వచ్చే విద్యా సంవత్సరం నుండి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపు బాధ్యత ఉపాధ్యాయులకు అప్పగించేందుకు నిర్ణయించింది. ప్రతి విద్యా సంవత్సరం ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నట్లుగా ప్రభుత్వం గుర్తించింది. అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ ఆంగ్ల మాధ్యమాన్ని కూడా ప్రవేశపెట్టి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్న క్రమంలో ఎందుకు విద్యార్థులు చేరడం లేదు అనే విషయమై ప్రభుత్వము, విద్యాశాఖ ఉన్నతాధికారులు సీరియస్ గా ఆలోచించి నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థుల సంఖ్య పెంపు బాధ్యత ఉపాధ్యాయులకు అప్పగించక తప్పదని నిర్ణయానికి వచ్చారు. విద్యార్థులు తగ్గుతునడంతో రాష్ట్ర విద్యా కమిషన్ కూడా ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ప్రభుత్వ బడులపై విద్యార్థులకు తల్లిదండ్రులకు నమ్మకము విశ్వాసం కలిగేలా చర్యలు చేపట్టాలని కమిషన్ సిఫారసు చేసింది. సదరు నివేదికలో ఉపాధ్యాయులే ప్రధాన భూమిక వహించాలని పేర్కొంది. దీంతో ఉపాధ్యాయులకు విద్యార్థుల సంఖ్య పెంపు తప్పడం లేదు. అర్హత గల ఉపాధ్యాయులను ప్రభుత్వము నియమిస్తుంది. విద్యార్థులు చదవడం రాయడంలో నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తుంది. ప్రతి విద్యార్థి పై సంవత్సరానికి ప్రభుత్వము 80 వేల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఎంత చేస్తున్నప్పటికీ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరకపోవడంపై అన్ని కోణాల్లో ఆలోచించిన ప్రభుత్వం విద్యాశాఖ ఉన్నత అధికారులు పాఠశాలల బలోపేతంపై ఫోకస్ పెట్టారు. సంఖ్య పెంచకపోతే ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మిగులుతుంది. ప్రభుత్వ విద్యను ఆదరించే వాడే కరువు అవుతాడు. ఈనెల 23న పాఠశాలలకు చివరి పని దినం. ఈ లోపు కార్యాచరణ ప్రణాళికను తయారుచేసి వేసవిలో ఉపాధ్యాయులకు శిబిరాలను నిర్వహించి విద్యార్థుల సంఖ్య పెంపుకు తీసుకోవాల్సిన చర్యలను శిక్షణలో వివరించను న్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామపంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉంది. ఆవాస గ్రామాలు, తండాలలో కూడా పాఠశాలలు ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూతపడిన పాఠశాలలను కూడా తెరిపిస్తున్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష ్యం. పేద విద్యార్థులకు విద్యను అందించేందుకు అవసరమైతే కొత్తగా పాఠశాలలను కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమిక ఉన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 88,806 మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక, 8 ప్రాథమికోన్నత, 217 ఉన్నత పాఠశాల లు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 72,658 మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమికోన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 55,204 మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. ఉపాధ్యాయుల సంఖ్యకు అనుగుణంగా విద్యార్థులు లేరు. కొన్ని ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉంటే 20 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఉన్నత పాఠశాలల్లో సైతం 6 నుంచి 10వ తరగతి వరకు కొన్ని పాఠశాలల్లో 40 మంది విద్యార్థులు మరికొన్ని పాఠశాలల్లో 50 మంది విద్యార్థులు ఉన్న సంగతి తెలిసిందే. ఒక్కొక్క తరగతిలో నలుగురు ఎదురు విద్యార్థులు మాత్రమే ఉన్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో పూర్తిస్థాయిలో సమగ్ర సమాచారాన్ని సేకరించిన ప్రభుత్వము, విద్యాశాఖ ఉన్నత అధికారులు విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టారు. ఏది ఏమైనప్పటికీ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు పని తప్పేటట్లు లేదు. వారి పాఠశాలలను వారి అభివృద్ధి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ృ

ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు బుధవారంతో ముగిశాయి. మరోవైపు 10వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనము జరుగుతుంది. ఈనెల 9 నుంచి ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఎస్. ఏ2 పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు అయిపోగానే వేసవి సెలవులు ప్రకటిస్తారు. ఈ లోపు కార్యాచరణ ప్రణాళికను రూపొందించి వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి విద్యార్థుల సంఖ్య పెంపుకు తీసుకోవాల్సిన చర్యలను, సూచనలను విద్యాశాఖ అధికారులు ఇవ్వనున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణకు సహకరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

అనంతరం ఏర్పాట్లపై వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిల సందర్భంగా రిజిస్టర్డ్ సంఘం నుండి ఒకరికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని, డివిజన్ వారిగా ఉత్సవాలు నిర్వహించాలని, మర్రి గూడ జంక్షన్ కు అంబేద్కర్ జంక్షన్ గా నామకరణం చేయాలని, అంబేద్కర్ విగ్రహానికి బాబు జగ్జీవన్ విగ్రహానికి దండలు వేసేందుకు ఇబ్బంది ఉందని,ఆ సమస్య తొలగించాలని, అంబేద్కర్ కల్చరల్ భవనాన్ని బాగు చేయాలని,ఉత్సవాలకు హాజరయ్యే విద్యార్థులకు ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, టెంట్ వెయ్యాలని, రోడ్డు విస్తరణ సందర్భంగా తొలగించిన జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలను పునరుద్ధరించాలని, జయంతిలతోపాటు, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని కోరారు . అదనపు ఎస్ పి రమేష్, జడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డి సి ఓ పత్యా నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## "పట్టించుకునే నాధులే లేరు"

**వార్త కథనానికి స్పందన**

**విచారణ ,రిపోర్టు సమర్పించాలని కలెక్టర్ ఆదేశాలు**

మునుగోడు, 2ఏప్రిల్,ప్రభాతవార్త:



"పట్టించుకునే నాధులే లేరు,పట్టా రద్దు చేయండి మహాప్రభో" అనే ప్రభాతవార్త కథనంపై విచారణ, రిపోర్టు సమర్పించాలని ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.ఈ మేరకు బుధవారం మద్దిసాయిలు, ఆయన కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సాయిలు మొదటి భార్య పిల్లలు తనకు మద్యం తాగించి, మంచి చెడ్డలు చూసుకుంటామని నమ్మించి గిఫ్ట్ డీడ్ కింద తన ఆస్తిలో 3ఎకరాల 20గుంటల భూమిని నల్లగొండ జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపినట్లు అధికారి వెల్లడించారు.కన్నపిల్లలు బాగోగులు చూసుకుంటున్నారా అని సాయిలును అడుగగా, కనీసం మంచినీళ్లుకానీ,అన్నంకానీ పెట్టడంలేదని,గత 8 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నా చూడటం లేదని తెలిపారన్నారు. సంవత్సరం క్రితం కాలుజారిపడగా కనీసం కనికరం చూపలేదని,పలుమార్లు తన మొదటిభార్య బిడ్డలు తనను దాడి చేసి చంపాలని చూశారని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో ఆ పిల్లలకు గిఫ్ట్‌డీడ్ కింద రిజిస్ట్రేషన్ చేసిన 3ఎకరాల 20 గుంటలు,రెండవ భార్య కుమారునికి రిజిస్ట్రేషన్ చేసిన 1ఎకరం భూమిని రద్దు చేయాలని బాధితుడు సాయిలు జిల్లా కలెక్టర్‌ను కోరారు.అలాగే అట్టి భూమిని తిరిగి తనకు పట్టా ఇప్పించాలని కోరారు.తాను బ్రతికి ఉన్నంతకాలం పంటపై వచ్చే ఫలాలను అనుభవించి ,తన తదనంతరం తన ఆస్తిని తన కూతుర్లు,కుమారులకు సమాన వాటాలుగా చేసి పట్టా మర్పిడి చేయాలని సాయిలు కోరుకుంటున్నట్లు తెలిపారు.ఇట్టి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని నాగిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల సిడిపివో లావణ్యకుమారి, సూపర్వైజర్ శివేష,సఖీ కేంద్ర సిబ్బంది గీత,నాగమణి,అంగన్వాడీ టీచర్ పాల్గొని సాయిలు,వారి కుటుంబ సభ్యులనుండి పూర్తి వివరాలు తెలుసుకున్నట్లు వెల్లడించారు.

## కుక్కల దాడిలో కృష్ణజింక మృతి

మర్రిగూడ, 2ఏప్రిల్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండలంలోని సరంపేట శివారులో ఊరకుక్కల దాడిలో కృష్ణ జింక మృతి చెందింది.స్థానికుల ఫిర్యాదుమేరకు నాంపల్లి డిప్యూటి రేంజర్ అధికారి,మర్రిగూడ పశువైద్యాధికారి సురేందర్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేశారు.అనంతరం అధికారురలు సమక్షంలో జింకకు దహన కార్యక్రమాలు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో కల్తీ మద్యం గుట్టు రట్టు

...చండూరులో కల్తీ మద్యం దాందా...

...భారీగా స్వాదీనం చేసుకున్న పోలీసులు

**చండూరు/నాంపల్లి,2ఏప్రిల్,ప్రభాతవార్త:** చండూరు మండలంలో ఎస్ఓటి, టాస్క్‌ఫోర్స్ పోలీసులు చండూరులో కల్తీ మద్యం గుట్టు రట్టు చేశారు. కల్తీ మద్యం దందా జోరుగా సాగుతున్న నేపద్యంలో పోలీసులు దాడులు నిర్వహించి భారీ కల్తీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. చండూరు పట్టణ కేంద్రానికి చెందిన ఎర్రజల్ల రమేష్,కనగల్ మండలం ఎడవెల్లి గ్రామానికి చెందిన భార్గవ్,నాంపల్లి మండలానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా కల్తీ మద్యం దందా నిర్వహిస్తున్నట్లు పోలీసులకు అందిన సమాచారం మేరకు మంగళవారం దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో భార్గవ్ ఇంటివద్ద 20లీటర్ల స్పిరిట్,రమేష్ ఇంటివద్ద 60లీటర్ల



స్పిరిట్ పట్టుకున్నట్లు తెలుస్తోంది. చండూరు,గుర్రంపోడు సరిహద్దుల్లో రమేష్‌కు చెందిన వ్యవసాయ పొలంలో 1500లీటర్ల కల్తీ మద్యం పట్టుకున్నట్లు ,కల్తీ మద్యం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# సీతారామచంద్రస్వామి దేవస్థాన నూతన కమిటీ చైర్మన్ గా శాగం నాగిరెడ్డి

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 02 :** మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా శాగం నాగిరెడ్డి బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు ఆలయంలో నూతనంగా ఎన్నుకోబడిన దేవస్థాన కమిటీ సభ్యుల చేత దేవదాయ శాఖ ఈవో సమక్షంలో.. ఇన్స్పెక్టర్ వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నుకోబడిన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని వారికి సూచించారు. అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని సన్మానించారు. చైర్మన్ నాగిరెడ్డి తో పాటు దేవస్థానం కమిటీ డైరెక్టర్లు గా నల్లబోతు సైదులు, చిక్కం సోమిరెడ్డి, అనుముల



సాలయ్య, పిట్టల చంద్రమ్మ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మాజీ ఎంపిపి భగవాన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శాగం పెద్దిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాగం మంగమ్మ, పాండు నాయక్, ఆలయ అర్చకులు చిలకమర్రి మురళీధరచార్యులు, పాల్గొన్నారు

# రేషన్ రుచి మరిగిన క్రిమినల్స్ పై ఉక్కు పిడికిలి

పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటి మాచన రఘునందన్



**దేవరకొండ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి రేషన్ బియ్యం దందా కు రుచి మరిగిన క్రిమినల్స్ పై ప్రివెన్షన్ ఆఫ్ డిటెన్షన్ (పి డి) యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం ఆయన దేవర కొండ లో మాట్లాడుతూ..కొందరు వ్యక్తులు అదే పని గా రేషన్ బియ్యం కొనుగోలు చేసి పొరుగు జిల్లాలకు తరలిస్తున్నారని చెప్పారు. వారినిహిస్టరీ షీటర్ గా నమోదు చేసి జైలు కు పంపడం ఖాయం అని హెచ్చరించారు. అయిదారేళ్లుగా రేషన్ బియ్యం దందా చేయడమే అలవాటు చేసుకున్న కొందరు అటు డీలర్ల నుంచి, ఇటు కొన్ని చిన్న చిన్న రైస్ మిల్లుల నుంచి దాచి ఉంచిన రేషన్ బియ్యం తో దందా చేయడమే చరిత్ర కలిగి ఉన్నారని అన్నారు. పోలీ సులు కేసు పెట్ట గానే, నిందితులు వాహనం ను త్వరగా విడిపించు కొని మళ్లీ యధావిధి గా బియ్యం దందా కు తెర తీయడం జరుగుతొందని రఘునందన్ అన్నారు. అందుకే రేషన్ బియ్యం దొంగలు జైలు కు వెళ్లేలా పకడ్బందీ గా కేసులు పెట్టనున్నట్లు వివరించారు. ఈ మేరకు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి లో ఈ మధ్య కాలంలో ఏయే వ్యక్తి పై ఎన్ని కేసులు నమోదు అయ్యాయన్న కోణంలో సమాచారం సేకరించి పి డి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**కట్టంగూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త** బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడ ఉద్యోగుల సంఘం ఐక్యవేదిక అధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయుడు యర్కల సత్తయ్య గౌడ్ అన్నారు. పాపన్న గౌడ్ 315 వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం కట్టంగూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, ప్రతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పెద్ది బాలనర్సయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి ఇద్దయ్య, మాజీ వార్డు సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, రాచకొండ యాదయ్య గౌడ్, గౌడ యువజన సంఘం మండల అధ్యక్షులు యర్కల లక్ష్మీ నారాయణ గౌడ్, యర్కల మల్లేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీను గౌడ్, అయితగోని సత్యనారాయణ గౌడ్, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, చౌగోని జనార్ధన్ గౌడ్, కొంపల్లి లక్ష్మయ్య గౌడ్, యర్కల అంజయ్య గౌడ్, పోగుల రాజు గౌడ్, పెద్ది శివ గౌడ్ యర్కల శ్రీనివాస్ గౌడ్, బొమ్మగాని మహేశ్ గౌడ్, అంతటి నాగేశ్ గౌడ్, అయితగోని సాయి, శివ, గుండు రాములు పాల్గొన్నారు.

# ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

శోభ సముద్రంలో కుటుంబ సభ్యులు



**భూదాన్ పోచంపల్లి ,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఈత కోసం వెళ్ళిన ఇద్దరు వ్యక్తులు దుర్మరణం పాలైన సంఘటన బుధవారం రాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని భూదాన్ పోచంపల్లి మండల పరిధిలో చోటు చేసుకుంది . వివరాల్లోకి వెళితే దేశముఖి గ్రామ రెవిన్యూ శివారు పరిధి లోని సాయి వికాస్ స్టోన్ క్రషర్ లో గల క్వారీ లో గల నీటి గుంటలో, దేశముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న చదువుతున్న సిఎస్సి బ్రాంచ్ స్నేహితులు అయిన బొడ్డు శ్యామ్ చరణ్, జటిన్, వల్ల అక్షయ్ రెడ్డి, వర్షల శ్రీమన్, భరత్ అనే విద్యార్థులు ఈత కోసం వెళ్లారు, బొడ్డు శ్యామ్ చరణ్, జటిన్ అనే ఇద్దరు క్వారీ లోని నీటి గుంట లో పడి గల్లంతు అయినారు . సమాచారం తెలుసుకున్న పోచంపల్లి పోలీసులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది కలిసి తప్పి పోయిన ఇద్దరు స్టూడెంట గురించి గాలింపు చర్యలు చెప్పట్టినారు. గాలింపులో బొడ్డు శ్యామ్ చరణ్ అనే విద్యార్థి మృతదేహం లభించింది .మరో విద్యార్థి అయిన జటిన్ ఆచూకీ లభించాల్సి ఉంది. స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి ప్రమాద స్థలంలో దగ్గరుండి గల్లంతైన విద్యార్థి ఆచూకీ కోసం గాలింపును ముమ్మరం చేశారు. గల్లంతైన విద్యార్థులు హైదరాబాద్ ప్రాంతానికి చెందిన వారిగాతెలుస్తుంది.

# నేరాలు-దారుణాలు

## వివాహిత కనిపించడం లేదని ఫిర్యాదు

కేసు నమోదు చేసిన పోలీసులు

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఒక వివాహిత కనిపించడం లేదని భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హుజూర్ నగర ఎస్సై జి ముత్తయ్య బుధవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో ని మాధవ రాయిని గూడెం గ్రామానికి చెందిన చప్పిడి ప్రియాంక (25 స.) గత నెల 28 న ఉదయం 9 గంటల సమయం లో నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో ఉన్న తన అమ్మమ్మ లక్ష్మమ్మ వద్దకు వెళ్లి వస్తా నని భర్తకు చెప్పి తన మూడు సంవ త్సరాల కుమార్తె షణ్ముఖ ప్రియ ని తీసుకొని వెళ్లినట్లు భర్త తెలియజే శారని తెలిపారు అయితే ఇలా వెళ్లిన ప్రియాంక అమ్మమ్మ వద్దకు వెళ్లకుండా ఎటు వెళ్లిందో తెలియదని, బంధువులను విచారించిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో భర్త చప్పిడి రాము హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తుతో విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

## బైకు ఢీకొని మహిళకు గాయాలు

**మోత్కూర్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త**

మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో చెరువు కట్టమీద ఓవర్ స్పీడ్ తో వెళ్తూ అదుపుతప్పి నడుచుకుంటూ వెళుతున్న మహిళను ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే బుధవారం మోత్కూర్ చెరువు కట్ట వద్ద బీసు సరిత మహిళ నడుచుకుంటూ వెళుతుండగా దుప్పెల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు, బైక్ పై వచ్చి ఆమెను ఢీకొట్టారు ఈ ప్రమాదంలో మహిళకు కాలు విరిగింది. బైక్ పై వెళ్తున్న యువకులకు కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. సంఘటన స్థలాలు చేరుకొని పోలీసులు బైక్ను స్వాధీనం చేసుకున్నారు. గాయాలైన యువకులను కూడా ఆస్పత్రి పంపించారు.

## అనారోగ్య సమస్యతో మహిళా ఆత్మహత్య

**అడ్డగూడూరు, ఏప్రిల్ 02 ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్న సంఘటన మండలంలోని చౌల్లరామారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఆరే సత్తమ్మ (55) 2015లో భర్తను కోల్పోయి కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండేది. తన ఏకైక కుమార్తె రేవతిని అడ్డగూడూరు మండలం చౌల్లరామారం గ్రామానికి ఓ యువకుడుతో వివాహం జరిపించింది. గత కొంతకాలంగా సత్తమ్మ అనారోగ్య సమస్యతో బాధపడుతూ తన కుమార్తె పంగ రేవతి వద్ద ఉంటుంది. ఇటీవల ఉగాది పండగ కొరకు కుమార్తె కుటుంబంతో సహా ఆమె మోత్కూర్ కి వెళ్లి పండగ జరుపుకొని తిరిగి కుమార్తె ఇంటి వద్దకు చేరుకున్నారు. బుధవారం కుమార్తె కూలి పనులకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్కూలుకు వెళ్లి వచ్చిన ఆమె కుమార్తె పెద్ద కుమారుడు అమ్మమ్మ ఇంటి పై కప్పుకు వేలాడుతూ ఇది కనిపించడంతో బిగ్గరగా అరిచాడు. అరుపులు విన్న ఇరుగుపొరుగువారు వచ్చి పరిశీలించగా ఆమె అప్పటికే మృతి చెందింది. మృతురాలి కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. శవ పరీక్షల నిమిత్తంగా రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.

# రాజీవ్ యువవికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 2:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కోసం ఏర్పాటుచేసిన రాజీవ్ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, ఎంపీడీవో సుజాత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకో వచ్చని రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయ సర్టిఫికెట్ అవసరం లేదని, 21 నుంచి 55 సంవత్స రాల లోపు వ్యవసాయేతర పథకమునకు, 21 నుంచి 60 వరకు వ్యవసాయ సంబంధిత పథకానికి అర్హత ఉంటుందన్నారు. 50 వేల రూపాయల రుణం అయితే 100!! రుణమాఫీ, లక్ష లోపు రుణమైతే 90 శాతం మాఫీ ,2 లక్షల రుణమైతే 80!! మాఫీ, నాలుగు లక్షల లోపు అయితే 70!! రుణమాఫీ ఉంటుందన్నారు. ఏప్రిల్ 14 తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులను చేసుకొని ఎంపీడీవో , మున్సిపాలిటీ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూములను విక్రయించడం అన్యాయం..




**కోదాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములను అమ్మి వేయడానికి వీలు లేదని, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పై కేసులు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని జాతీయ రహదారిపై గల ఐలమ్మ విగ్రహం వద్ద సెంట్రల్ యూనివర్సిటీ భూముల విక్రయాలు నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తన ఖజానాని నింపుకోవడం కోసం యూనివర్సిటీ భూములను వేలం వేయడం అన్యాయమన్నారు. ఆ భూములు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడతాయని , విద్యాభివృద్ధి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారు విమర్శించారు. గత మూడు .నాలుగు రోజుల నుండి విద్యార్థుల పైన, నిరసనకారుల పైన అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయటం సరియైనది కాదని. అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరని వారు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు విద్యార్థుల పైన ఆందోళన కారుల పైన నిర్బంధాన్ని ఆపాలని, సెంట్రల్ యూనివర్సిటీ భూముల కోసం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా ఉద్యమాలు ఆపాలని ప్రభుత్వం పోలీసులను ఉసిగొలిపి విచ్ఛన్నం చేయాలని చూస్తే వామపక్షాలు, ప్రజా సంఘాలు , విద్యార్థులు తలుచుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, జి మరియన్న, ప్రజాసంఘాల నాయకులు ఏసోబు, ఏడుకొండలు ,శ్రీనివాస్, సత్తిరెడ్డి, వెంకన్న ,శరభంద రెడ్డి, రాంబాబు ,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల అమ్మకాలను విరమించుకోవాలి




**నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరుతూ నడిగూడెం మండల కేంద్రం లో బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ..ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని అక్రమంగా అమ్మకానికి పెట్టిందని బెల్లంకొండ సత్యనారాయణ అన్నరు . దొంగచాటుగా రాత్రికి రాత్రి జేసీబీ లతో అటవీ సంపద ను నాశనం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరానికి ఆక్సీజన్ అందించే అటవీ సంపద ను, అక్కడ ఉన్న వన్యప్రానులను కాపాడాలి అన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మకాల నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, పోరాడుతున్న విద్యార్థి సంగం, సిపి ఎం నాయకుల అక్రమ అరెస్ట్ లు సరైనది కాదని అన్నారు. యూనివర్సిటీ భూముల అమ్మకాలను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం నియంత పోకడలు మాని,ఆ భూములను యూనివర్సిటీ అభివృద్ధి కి కేటాయించాలని,అందుకు సీపీఎం పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ఏనుగు వీరాంజనేయులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, సంపత్ పిచ్చయ్య, శాఖ కార్యదర్శులు అనంతల కృష్ణయ్య, బొడ్డు సత్యనారాయణ, కొరట్ల సాయి, సంపత్ వీరబాబు, రామయ్య, గోపి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో బియ్యం స్వీట్లు పంపిణీ



**మునగాల ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
మండల పరిధిలోని ముకుందాపురం అనాధాశ్రమంలో మునగాల వాసవి క్లబ్ సభ్యులు చెక్క. కిషోర్ కుమారుడు వర్షిత్ పుట్టినరోజు సందర్భంగా ముకుందాపురం ఇందిరా అనాధ వృద్ధ ఆశ్రమంలో బియ్యం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ అనాధలను తన వంతు సహకారాన్ని అందించే విధంగా బియ్యం పంపిణీ చేసినట్లు తెలిపారు. అనాధల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ అనాధాశ్రమ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి ప్రవీణ్ కోశాధికారి అఖిల్ ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి.విజయమ్మ , వాచేపల్లి. జ్యోతి పాల్గొన్నారు.

## అవకతవకలకు ముగ్గురు వ్యక్తులు సస్పెండ్

**మునగాల ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
సొసైటీలో అవకతవకలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను సస్పెండ్ చేసినట్లు సొసైటీ జిల్లా అధికారి పద్మ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని తాడ్వాయి సొసైటీలో పనిచేస్తున్న సీఈఓ నాగేందర్ స్టాఫ్ అసిస్టెంట్ కోటయ్య కంప్యూటర్ ఆపరేటర్ పర్వీన్ నిర్ధారించినట్లు తెలిపారు. దీంతో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. కాగా 51 ఎంక్వయిరీ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అనంతరం పూర్తిస్థాయిలో సర్వే చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సొసైటీలో అక్రమాలు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు.



**కోదాడ, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:**
పట్టణంలో 10వ తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిసాయని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 11 సెంటర్లలో 2343 మందికి గాను 2339 మంది హాజరైనట్లు కేవలం నలుగురే గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం మీద 99.82 శాతం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ప్రతి సెంటర్లో సిట్టింగ్స్ స్వాడ్లను, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల గట్టి బందోబస్తును, ఆరోగ్య కార్యకర్తల ద్వార వైద్య సహాయం, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారుల సహకారంతో ప్రశాంతంగా పరీక్షలు ముగిసాయన్నారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
పదవ తరగతి వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రమైన నడిగూడెంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మార్చి 21న పరీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాల్లో 262 మంది విద్యార్థులను కేటాయించగా పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. సి ట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేశారు. పరీక్షలు ముగియగానే విద్యార్థులు సంతోషంగా ఇంటి ముఖం పట్టారు. టాటా బై బై చెప్పుకున్నారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. ఎక్కడ కూడా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పకడ్బందీగా అమలు చేశారు. ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూశారు.




## సాంప్రదాయ దుస్తులతో పాఠశాలకు హాజరు



**నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం సాంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ ప్రాధాన్యతను అదేవిధంగా రంజాన్ పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించి హాజరు కావడంతో ఆకర్షణగా నిలిచారు. సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆచారాలు సాంప్రదాయాలను విస్మరించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం సాయిశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై విద్యార్థులకు అవగాహన



**నడిగూడెం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్ లో బుధవారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ మొలుగూరి గోపయ్య (గోపి ) మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మనం మన ఆరోగ్యాన్ని మరచి పోతున్నామన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో అనేక రకాల ప్రాణాంతక జబ్బులు వస్తున్నాయన్నారు. దీంతో నేల సారం పూర్తిగా దెబ్బ తింటున్నదని భవిష్యత్ లో పంటలు పండడం కూడా కష్టమవుతుందన్నారు. కాబట్టి వచ్చే వానాకాలం నుండి వ్యవసాయ భూమి ఉన్న వారు ఒక అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని వ్యవసాయం భూమి లేని వారు ఇళ్లల్లో పెరటి తోటలు సాగు చేయాలన్నారు. సాగులో పలు సహజ సిద్ధ పద్ధతులపై వివరించారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. మన నేలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**మునగాల ఏప్రిల్ 2 ప్రభాతవార్త**
మునగాల మండల కేంద్రంలో రెండు సెంటర్లలో నిర్వహించిన పది పరీక్షలు బుధవారానికి ప్రశాంతంగా ముగిసినట్లు ఎంఈఓ విడుదల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో 299 మంది విద్యార్థులు హాజరు అయినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహణ ఏర్పాట్లు చేపట్టినట్టు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తుకు ఉపకరించేటటువంటి కోర్సులను తీసుకోవాలన్నారు.

విద్యార్థి దిశా నిర్దేశం ఇంటర్మీడియట్ పైనే ఆధారపడి ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను పట్టుదలతో అభ్యసించాలన్నారు. అనంతరం విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ఇతరులకు అప్పజెప్పొద్దు

## బీబీనగర్ లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*బీబీనగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మని దగ్ధం చేశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పేరుతో 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకోవాలని చూస్తున్నారని అన్నారు. 1969 లో తెలంగాణ ఉద్యమం ప్రభావంతో కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని కేటాయిస్తూ అందుకు 2500 ఎకరాల భూమిని సేకరించి యూనివర్సిటీకి అప్పజెప్పిందని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 400 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు ఇస్తున్నట్టుగా అగ్రిమెంట్ చేసుకున్నాడని, అట్టి భూమిలో ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో ఆ తరువాత వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అట్టి ఒప్పందాన్ని రద్దు చేయడంతో అట్టి భూమిని తిరిగి యూనివర్సిటీకి రప్పించడం కోసం గత టిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు సుప్రీంకోర్టు వరకు వెళ్లి అట్టి భూమిని తిరిగి రాబట్టుకోవడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రే కొట్లాడి తెచ్చినట్టుగా చెప్పుకుంటున్నారని అన్నారు. ఒకవేళ కొట్లాడి తెచ్చిన మాట వాస్తవమే అయితే ఆ భూమిని యూనివర్సిటీకి అప్పగించకుండా అట్టి భూమి మీద మీ పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఆ భూమి నేడు ఔషధ మొక్కలతో పాటు ఇతర వృక్షజాలం, జంతుజాలంతో అటవీ భూమిగా ఉన్న ఆ 400 ఎకరాల్లో అర్ధరాత్రి పూట ఇటాచీలు, జెసిబి లను పంపి చదును చేస్తున్న సమయంలో నెమలులు, జింకలు, పక్షులు ఇతర జీవరాశుల యొక్క



ఆహాకారాలు ముఖ్యమంత్రికి వినబడట్లేదా అని అన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి ప్రభుత్వం వందలాది ఎకరాల భూమిని యూనివర్సిటీకి అప్పజెప్పితే ప్రస్తుత ముఖ్యమంత్రి అట్టి భూములను తెగనమ్మే ప్రయత్నం చేస్తున్నాడని, తప్పుడు విధానాన్ని సర్వత్రా ఖండించాలని అన్నారు. యూనివర్సిటీ కి సంబంధించిన భూములను కాపాడుకునే ప్రయత్నంలో ఆ యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు ప్రతిఘటిస్తుంటే ప్రభుత్వం పోలీసుల చేత లాఠీచార్జీలు చేయించడం, అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ల లో కుక్కడం చూస్తుంటే ఇది ప్రజా పాలన కాదని, నియంత పాలనని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం, దాని అనుబంధ ప్రజా సంఘాలకు సంబంధించినటువంటి నాయకులను ఇంటి వద్దకు వెళ్లి ముందస్తు అరెస్ట్ లు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తాను తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకొని అట్టి భూమిని యూనివర్సిటీకి అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, నాయకులు సిహెచ్ నరహరి, బానోతు కుమార్, నోముల ఎల్లారెడ్డి, లింగాల బాలకృష్ణ, పబ్బతి యాదగిరి, పాశం బాలయ్య, మధురగల్లు విష్ణు, ఆకుల రమేష్ పాల్గొన్నారు.

# రూల్స్ ను అతిక్రమిస్తే మీసేవ ఆపరేటర్లపై చర్యలు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మీ సేవ కేంద్రాల ఆపరేటర్లతో ఆర్డీవో ఎం కృష్ణారెడ్డి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఆన్ లైన్ చేసే విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, ఈడబ్ల్యుసి సంబంధించిన నిరుద్యోగ యువకులకు, విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు తేదీని ఈనెల 14 వరకు పొడిగిస్తూ నిర్ణయించిన సందర్భంగా ఆన్ లైన్ విధానంలో ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను నిరుద్యోగులకు క్షుణ్ణంగా వివరించాలని తెలియజేశారు. ముఖ్యంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఆన్ లైన్ అప్లై చేసుకోవడం కోసం 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి ప్రభుత్వం ఏర్పడినప్పుడు మీసేవ ద్వారా కులం సర్టిఫికేట్ తీసుకున్నట్లయితే రాజీవ్ యువ వికాస పథకం అప్లై చేసుకొనుటకు అర్హులని, ఇన్కమ్ సర్టిఫికెట్ లేని వాళ్లు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవాళ్లు రేషన్ కార్డు నెంబర్ తో అప్లై చేసుకోవడానికి



అర్హులని అన్నారు. ప్రభుత్వం ద్వారా గత ఐదు సంవత్సరాల క్రితం ఎస్సీ, బీసీ,మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా రుణాలు పొంది ఉన్నవాళ్లు అయితే ప్రభుత్వం రుణం పొందిన రోజు నుండి నేటి వరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన వాళ్ళు కూడా అర్హులని అన్నారు. మీ సేవ కేంద్రాల ఆపరేటర్లు దరఖాస్తు చేసుకోవడానికి వచ్చిన అర్జీదారులకు క్షుణ్ణంగా వివరించాలని,ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను మీసేవ కేంద్రాలలో ఏర్పాటు చేయాలని, లాభార్జన కోసం వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను ఘనంగా సన్మానించిన రేషన్ డీలర్లు

*బొమ్మలరామారం ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్ లు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను బొమ్మలరామారం రేషన్ డీలరు లు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బుధవారం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీలర్ లు మాట్లాడుతూ ప్రస్తుతం ఒక క్వింటాలకు 140 రూపాయలు కమిషన్ ప్రభుత్వం ఇస్తుందని చాలీచాలని కమిషన్ వల్ల డీలర్ల కుటుంబాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం వెనుక ప్రతి గ్రామంలోని రేషన్ షాప్ డీలర్ల కృషి ఉందని ప్రభుత్వం మర్చిపోవద్దని వారు హితవు పలికారు ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే రేషన్ షాప్ డీలర్ల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు క్వింటాలకు 300 రూపాయల కమిషన్ తో పాటు ఐదు వేల రూపాయలు గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోయిన ప్రభుత్వం డీలర్ల సమస్యలను పట్టించుకోకపోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన రేషన్ డీలర్లు హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కలిసి డీలర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు తక్షణమే స్పందించిన ఐలయ్య అసెంబ్లీ సమావేశాల్లో డీలర్ల ఆవేదనను ప్రభుత్వ ఆవేదనగా భావించి కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం డీలర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బలంగా ప్రభుత్వం దృష్టికి ముఖ్యమంత్రి మంత్రుల దృష్టికి తీసుకుపోయి రాష్ట్రవ్యాప్తంగా అందరి డీలర్ల హృదయాల్లో నిలిచారు ఈ సందర్భంగా డీలర్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బొమ్మలరామారం మండల డీలర్లు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండలం డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్వి వెంకటేశం గౌడ్ డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షులు దశరథ నాయక్ రేషన్ డీలర్ లు మండల గౌరవ సలహాదారులు బేతాళ సంధ్యా శ్రీనివాసులు తాడెం అరుణ ఆంజనేయులు మూగల స్వయంప్రభ తిరుమల మంగ ప్రకాష్ తాను సిద్దగాని మురళి గౌడ్ జంగయ్య శివకుమార్ గోవింద్ గౌడ్ యాదగిరి సునీత పాల్గొన్నారు






## పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి జైపాల్ రెడ్డి ఆర్థిక సాయం

*బీబీనగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



:మండలంలోని మక్త అనంతారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి ఏర్పాటు చేసిన లక్ష రూపాయల విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి,మక్త అనంతారం మాజీ సర్పంచ్ పసులాది శ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, మాజీ ఉప సర్పంచ్ భానోత్ నరేందర్ నాయక్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలుపుల శ్రీశైలం, పెంటయ్య, వెంకటేష్, పసులాది శేఖర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం శ్రీ సాయి కృప డిగ్రీ, పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్, అధ్యాపకులు ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఉమ్మడి నల్గొండ జిల్లా ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు నుండి రీయంబర్స్మెంట్ లేక విద్యార్థులకు స్కాలర్ షిప్ లు రాక యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అప్పుల ఊబిలో కోరుకుపోయి వడ్డీలు కట్టలేని పరిస్థితులలో ఎంతో మనోవేదనకు గురై కళాశాలలు నడిపే పరిస్థితులు లేవని తద్వారా నైపుణ్యం గల విద్యార్థులు, మొదటి స్థానంలో ఉన్న మన తెలంగాణ రాష్ట్రం చివరి స్థానానికి పడిపోవడం ఖాయమని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేసి విద్యార్థులు,యాజమాన్యాలను ఆదుకోవాలని కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

:భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో బుధవారం బహుజనులను ఏకం చేసిన తొలి తెలుగు చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో మణికంఠ గౌడ్, గ్రామ అధ్యక్షులు రంగ స్వామి గౌడ్, మాజీ ఉపసర్పంచ రమేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు రంగ కొండల్, పెద్ద గౌడ్ మల్లేష్ గౌడ్ సభ్యులు ఆముదాల శివకుమార్, శశి కుమార్, మల్లేష్, సత్తయ్య పాల్గొన్నారు.



## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

....డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్



**చింతపల్లి,2ఏప్రిల్,ప్రభాతవార్త:** ప్రస్తుతం వేసవికాలంలో కూలీలు, ప్రజలు, విద్యార్థులు వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని,వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సూచించారు.బుధవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో తగిన రక్షణ చర్యలు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.గర్భిణీలు,బాలింతలు,స్కూల్ పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు.పిహెచ్‌సి డాక్టర్,ఆరోగ్య కార్యకర్త,ఆశ కార్యకర్తలు సమన్వయంతో గర్భిణీ స్త్రీలు,బాలింతలకు నిరంతరం పరీక్షలు నిర్వహించాలని,రక్తహీనత,పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు.చిన్నపిల్లలకు అందించే వ్యాక్సిన్‌లు,గర్భిణీలకు అందించే వాక్సిన్ గురించి నేరుగా అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది అందు బాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని సూచించారు. ఆయన వెంట వైద్యాధికారి వంశీకృష్ణతోపాటు వైద్య సిబ్బంది ఉన్నారు.

## నేడే ఉచిత వైద్యశిభిరం

చింతపల్లి,2ఏప్రిల్,ప్రభాతవార్త:




చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి సాయిబాబా దేవాలయంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల,నజిక్ సింగారం,యాచారం మండలం, రంగారెడ్డి జిల్లావారి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్నట్లు డా.ఇందిర వారణాసి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిభిరంనందు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయబడడం జరుగుతుందని తెలిపారు. అదేవిదంగా మోకాళ్ల నొప్పులు,కీళ్ల నొప్పులు, నడుంనొప్పి, జీర్ణకోశ,శ్వాసకోశ వ్యాధులకు, సంతానలేమి,స్త్రీలకు సంబందిత వ్యాధులకు,కిడ్నీ,అర్షమొలలు,మలబద్దకం,చర్మసంబంధ వ్యాధులు,నరాల బలహీనత తదితర వ్యాధులకు సంబందించినవాటికి తగిన పరీక్షలు చేసి,ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని ,మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చలివేంద్రాల ఏర్పాటు సంతోషకరం

కొండమల్లేపల్లి,2ఏప్రిల్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చౌరస్తా బస్టాండ్ వద్ద పంచాయతీ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్ర కేంద్రాలను బుధవారం మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, ఆర్టీసి డిఎం రమేష్ బాబులు రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడంకోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌మండల అధ్యక్షుడు ఊట్కూరి వెమన్‌రెడ్డి,మాజీ జెడ్పీటిసి సలహాదారుపసునూరి యుగేందం్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపికాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, మండల అధ్యక్షులు మంగ్యానాయక్,గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, ఇస్లావత్ సురేష్‌నాయక్,కందుల వెంకట్‌రెడ్డి, రమావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి


....కాసర్ల వెంకటేశ్వర్లు



**కొండమల్లేపల్లి,2ఏప్రిల్,ప్రభాతవార్త:** దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు మంత్రి పదవి కేటాయించాలని కొండమల్లేపల్లి మండల మాజీ వైస్ ఎంపిపి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాసర్ల వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మెల్యేగా రెండుపార్లు,జెడ్పీ చైర్మన్‌గా పని చేసిన అపార అనుభవం కలిగిన ఎమ్మెల్యే బాలునాయక్‌కు జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో అవకాశం కల్పించాలని కోరారు.కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ,సిఎం రేవంత్‌రెడ్డి దేవరకొండ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరికను తీర్చాలన్నారు.బాలు నాయక్ ప్రజల మనిషని,ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆదుకునే మంచి మనసున్న నాయకుడని కొనియాడారు. మంత్రివర్గ విస్తరణలో బాలునాయక్‌కు స్థానం కల్పించాలన్నారు.దేవరకొండ నియోజకవర్గ చుట్టుపక్కల ఉన్న గిరిజన తండాలు,దేవరకొండ పర్యాట ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆయనకు మంత్రి పదవి ద్వారానే సాధ్యమవుతుందన్నారు.ఈ ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తయి,ఈ ప్రాంతం సస్య శ్యామలం కావాలంటే బాలునాయక్‌కు మంత్రిపదవి కేటాయించడంద్వారానే సాధ్యమవుతుందని ,ఆయనకు మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం ఎప్పుడూ కాంగ్రెస్‌పార్టీకి రుణపడి ఉంటుందన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

చింతపల్లి,2ఏప్రిల్,ప్రభాతవార్త:



విద్యార్థుల భవిష్యత్తులను నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం తో ముగిసాయి.మండల కేంద్రంలోని 3సెంటర్‌లు మోడల్ స్కూల్, మాతృశ్రీ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 527 మంది విద్యార్థులకుగాను నూరుశాతంవిద్యార్థులు అన్ని పరీక్షలకు హాజరైనట్లు ఎంఈవో నీరుడు అంజయ్య తెలిపారు.మార్చి 21నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి,సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు.కాగా పరీక్ష ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదల కానున్నాయి. విద్యాశాఖ,రెవెన్యూ,పోలీస్,ప్రజా రవాణా,విద్యుత్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసిపరీక్షలువిజయవంతంగా నిర్వహించారు.

## మెగా జాబ్ మేళా

మునుగోడు,2ఏప్రిల్,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతేజం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీన జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిద కంపెనీల ద్వారా మెగా జాబ్‌మేళా నిర్వహించబడుతుందని స్థానిక ఎస్ఐ ఒక ప్రకటనలో తెలిపారు.ఈజాబ్ మేళాలో 2500ల కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించన్నుట్లు ,నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పదవ తరగతినుండి ఆపై విద్యార్హతలు కలిగినవారు తమ రెస్యూమ్ కాపీలతో హాజరుకావాలని తెలిపారు.

## పల్లె రవికుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చెరకు లింగంగౌడ్



**మర్రిగూడ,2ఏప్రిల్,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ జన్మదినం సందర్భంగాహైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరకు లింగంగౌడ్ బుధవారంపుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైరు శేఖర్, శ్రీధర్‌గౌడ్, రావుల నరసింహ, రావుల వెంకటేష్, నహీం, సత్య నారాయణలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.




## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల



**చండూరు,2ఏప్రిల్,ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బుధవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు లబ్దిదారునికి అందజేశారు. గుంద్రపల్లి గ్రామ లబ్దిదారుడు భూతరాజు ఇస్తారికి రూ.17,500ల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్,కాసాల పాండురంగారెడ్డి,కట్కూరి రంగారెడ్డి,భూతరాజు యాదయ్య,తీగల చంద్రశేఖర్,తీగల ప్రకాష్,రేకల శ్రీను,అనిమల యాదయ్య,భూతరాజు మురళి,భూతరాజు నాగరాజు,ఎలవర్తి శ్రీను,బొల్లం వెంకన్న,కురుపాటి నాగేష్,మహేశ్వరం రామచంద్రం,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మెగా జాబ్‌మేళా

చండూరు,2ఏప్రిల్,ప్రభాతవార్త:

చండూరు మండల యువతకు నల్లగొండ ఎస్పీ,పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళాను ఎస్పీ ఆఫీస్‌లో ఈ నెల 5న నిర్వ హిస్తున్నట్లు చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ తెలిపారు. యునైటెడ్, నల్లగొండ ,హైద్రాబాద్ లోని ప్రధాన కంపెనీలలో 2500 ఉద్యోగాల భర్తీ చేపడు తున్నాయని, 10వ తరగతి,అంతకంటే పై చదువులు చదువుకున్నవారు నల్లగొండ ఎస్పీ ఆఫీస్‌లో జరిగే ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సర్ధార్ పాపన్నగౌడ్ 315వ వర్ధంతి

మర్రిగూడ,2ఏప్రిల్,ప్రభాతవార్త:



సర్ధార్ పాపన్నగౌడ్ 315వ వర్ధంతిని పురస్కరించుకుని మర్రిగూడ మండల కేంద్రంలో బుధవారం ఆయన విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో కులాలకు అతీతంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు.చరిత్రలో గోల్కొండ కోటను పరిపాలించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్ధార్ పాపన్న గౌడ్ మండల అధ్యక్షుడు జమ్ముల వెంకటయ్య, సీనియర్ నాయకులు చెరుకు లింగం గౌడ్,కుకుడపు ముత్యాలుగౌడ్, కొండలు,నల్ల యాదయ్యగౌడ్, శ్రీరాములు, నర్సింహ, అంజయ్య గౌడ్,శ్రీనివాసరావు,మహేష్,చారి,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం

చండూరు,2ఏప్రిల్,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం మార్చి 15 నుండి ప్రారంభించారు.ఈపథకానికి ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ,ఇబిసి,ఇడబ్ల్యూఎసన కేటగిరిలకు చెందిన యువతీ యువకులు ధరఖాస్తు చేసుకోవచ్చని ,చివరి తేదీ ఈ నెల 14 వరకు ఉందని,సంబందిత డాక్యుమెంట్‌లతో ఆన్‌లైన్‌లో గానీ,ప్రజా పాలన హెల్ప్ డెస్క్‌గాని,సేవా కేంద్రంలోగాని ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఏప్రిలం 2** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలో 13వ వార్డు ఒకటవ వార్డు లో పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున సన్నబియ్యం తీసుకోవడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు త్వరలో 30 లక్షల రేషన్ కార్డులు ఇస్తాం రేషన్ కార్డు ఉన్న ఒక్క మనిషికి ఆరు పిల్లలు సన్న బియ్యం ఇస్తున్నాం ఆహార భద్రత చట్టం తీసుకువచ్చింది ఇందిరాగాంధీ ఇప్పటికీ 500 కు గ్యాస్ సిలిండర్లు . ఉచిత బస్సు. 200 యూనిట్లు కరెంటు లాంటివి అమలు చేస్తున్నాం. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు. ఇస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ . డీ.సీ.ఎం. ఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి. మున్సిపల్ చైర్ పర్సన్ .రజిత .శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ బాలయ్య. మార్కెట్ చైర్మన్ మంజుల



మాధవరెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు. కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్. వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి . గడ్డం స్వామి .యాసారపు వెంకన్న. బిక్షం రెడ్డి. లక్ష్మీ మ్మనారాయణ గౌడ్. నాయకులు తదితరులు పాల్గొన్నారు




# పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :** పేదల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని 16వ నెంబర్ చౌక ధరల దుకాణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే పరిస్థితి ఉండేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణా నాయక్, ఎంపీడీవో ఎస్.పీ జయలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నర్సింహా, గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం కమిటీ చైర్మన్ ఒర్సు రాజ్ కుమార్, కనకదుర్గ ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు నూతి వెంకటేశం, తెలుసూరి సైదులు, ఏర్పుల నర్సింహా, కుర్రు యాదయ్య, సాగర్ల నాగరాజు, జెల్ల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో సిపిఎం రాస్తారోకో

**.చిట్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త** హైదరాబాద్ గచ్చిబౌలి లోని సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రైవేటు వారికి అప్పగించాలనే ప్రభుత్వ యోచన విరమించుకోవాలని సిపియం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు. చిట్యాల లో బుధవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి రోడ్డు పై రాస్తారోకో, నల్ల జెండాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఎకరాల యూనివర్సిటీ ప్రభుత్వ భూములను కారుచౌకగా అక్రమ పద్ధతుల్లో కొళ్ళగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిపియం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, జిట్ట సరోజ లు మాట్లాడుతూ ఆందోళనలు చేసే యువజన, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ అరెస్టు లు, కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భూములను యూనివర్సిటీ కి అప్పజెప్పకపోతే రాజ కీయాలకు అతీతంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, యాదయ్య, మెట్టు నర్సింహా, అక్కెనపల్లి నాగయ్య, నెలికంటి నర్సింహా, కోనేటి రాములు, గుడిసె లక్షి మ్మనారాయణ, జిట్ట స్వామి, పంది నరేష్, మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు అర్జున్, మహేష్, గట్టయ్య, కడగంచి అండాలు, బొడ్డు బాబురావు పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్లను మార్చుకుంటే ఆరోగ్యం

ప్రాథమిక. ఆరోగ్య .కేంద్రం వైద్యాధికారి. డా.యోగశ్రీ. రెడ్డి

**నకిరేకల్ .ప్రభాతవార్త .ఏప్రిల్ 2** నకిరేకల్ మండలం ఒగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారిని డాక్టర్. యోగ శ్రీ. రెడ్డి మాట్లాడుతూ గ్రామ సంక్షేమానికి కుటుంబాల ఆరోగ్యమే మూలమని, కుటుంబంలో ప్రతిఒక్కరూ ఆహార నియమాలను పాటిస్తూ దురలవాట్లకు దూరంగా ఉంటే ఏ రుగ్మతలు దరిజేరవని అన్నారు .ఈ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ఎన్.ఎస్.ఎస్ విభాగం ఒగోడు గ్రామంలో మూడవరోజు నిర్వహించిన ఆరోగ్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామస్థులందరూ వైద్య సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని, ఏ చిన్న జబ్బు చేసినా ఆలస్యం చేయకుండా వైద్యశాలను సంప్రదించాలని వైద్యాధికారిణి అన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అధ్యక్షత



వహించాగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారిణి కె.హరిత అనుసంధానకర్తగా వ్యవ హరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, మధుసూదన్ రెడ్డి, డా.శంకర్, శ్రీను, సతీష్, శివశంకర్, నర్సింహాచారి ,గ్రామ పెద్దలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ఒగోడు హైస్కూలు ప్రాగంణంలో ఆశావర్కర్లు, ఆసుపత్రి సిబ్బందితో కలసి రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు.

# ముగిసిన పదవ తరగతి పరీక్షలు

ఆనందోత్సాహాలతో విద్యార్థులు



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 2** విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారంతో ముగిశాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు న్విహించిన ఈ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం సోషల్ స్టడీస్ పరీక్షతో పది పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. కాగా, పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు ఈ నెల చివరివారంలో విడుదలకానున్నాయి. ఓరియంటల్ సైన్స్‌కు సంబంధించిన రెండు పరీక్షలు ఈ నెల 3,4 తేదీల్లో జరుగుతాయి. వాటికి కొద్ది మంది మాత్రమే హాజరవుతారు. కాగా భవిష్యత్తుకు బాటలు వేసే వారధిలా ఉన్న పదవ తరగతి పరీక్షలు ముగియ గానే ముందు భవిష్యత్తులో చేయవలసిన కార్యక్రమాలు, చదువులు కాలేజీల వేటలో విద్యార్థులు తల్లిదండ్రులు మునిగి పోతున్నారు. ఎది ఏమైనా కళాశాల చదువులకు వెళ్ళనున్న టీనేజర్లు బాహ్య ప్రపంచంలో జరుగుతున్న మోసాలకు గురికాకుండా మరి కొన్ని సంవత్సరాలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పెద్దలు కోరుకుంటున్నారు. సోషల్ మీడియా, ఫ్రెండ్స్ వంటి వాటికి కాకుండా చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని అంటున్నారు. మరి కొద్ది రోజులు ఫలితాల కోసం వేచి ఉండాలి కాబట్టి ఈ సమయంలో వారు చేయదలచుకున్న పై చదువుల పట్ల ప్రణాళికలు రూపొందించుకుని అవగాహన పెంచుకోవాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.




# సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు

**చిట్యాల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త** బహుజన సామ్రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వ వర్ధంతి సందర్భంగా చిట్యాల లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ అమ్మవారి గుడి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, చిట్యాల గౌడ సంక్షేమసంఘం అధ్యక్షుడు మారగోని రమేష్ గౌడ్, కోశాధికారి రేగులగడ్డ నరసింహ గౌడ్, నకిరేకల్ నియోజకవర్గ గీత కార్మికుల అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాసు గౌడ్, ప్రధాన కార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్, పంతంగి వెంకన్న గౌడ్, ఉయ్యాల మల్లేష్ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, దేశగోని బాలరాజు గౌడ్, కాసుల రాములు గౌడ్, కాసుల శంకరయ్య గౌడ్, గుండాల సత్తయ్య గౌడ్, పల్లె వెంకన్న గౌడ్, కళ్లెం నరేందర్ గౌడ్, నరసింహ గౌడ్, కొమ్మాగాని కృష్ణ గౌడ్ ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

చిట్యాల రూరల్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త :



ప్రయివేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి నాణ్యమైన, గుణాత్మకమైన విద్య అందిస్తున్నట్లు హెచ్ఎం శాంతి కుమారి అన్నారు. చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి ఆమె బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటా తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించి పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణి

**పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి .**

**సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.**

**రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ**

**కొత్త రేషన్ కార్డులకు మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవొచ్చు**

**రేషన్ కార్డులో పేర్లను సైతం మీ సేవ కేంద్రాల ద్వారా చేర్చుకోవొచ్చు.**

**సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి.**

**ధనవంతులతో పాటు బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చింది**





**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 02:** మండల కేంద్రంలో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి తో కలిసి సన్న బియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న అన్ని చౌక ధర దుకాణాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు . రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని , కొత్త రేషన్ కార్డులకు మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో పేర్లను సైతం మీ సేవ కేంద్రాల ద్వారా చేర్చుకోవచ్చని చెప్పారు. చనిపోయిన వారి పేర్లను తామె స్వచ్ఛందంగా రతియం కార్డుల నుండి తొలగిస్తామని, పారదర్శకంగా నిర్వహించే ఈ ప్రక్రియకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మేలుకలిగేలా సన్న బియ్యం కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని, దీనికి అందరూ సహ కరించాలని అన్నారు. ఇందుకు గాను రైతులు సన్నదాన్యాన్ని ఎక్కువగా పండించాలని ,సన్న ధాన్యం ఉత్పాదన తక్కువ , నీటి వినియోగం ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి క్వింటాలుకు 2320 / చెల్లిస్తూ.. 500/ రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని, మధ్యాహ్నం భోజన పథకం ,హాస్టల్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు అన్నింటికి సన్న బియ్యం సరఫరా చేయడంతో పాటు, ఇకపై చౌక ధర దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉన్నందున రైతులు సన్న ధాన్యం పండించాలని కోరారు. దర్తి ఆబా యోజన కింద గిరిజన గ్రామాలలో మోలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, తిరుమలగిరి సాగర్లోని గిరిజన ప్రాంతాల్లో మోలిక సదుపాయాలు కల్పిస్తామని కలెక్టర్ అన్నారు. నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,ఈబిసి, ఓబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు గడువు తేదీని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 వరకు పొడగించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆదాయ, కుల ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తే 48 గంటల్లో ఇవ్వాలని తహసిల్దారును ఆదేశించారు .స్థానిక శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమాన్ని అన్నారు. 40 ఏళ్లుగా దొడ్డు బియ్యాన్ని ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్నప్పటికీ వాటిని ఎవరు తినటం లేదని ,అవన్నీ రీసైక్లింగ్ అవుతున్నాయని, అలాంటిది తమ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషమని అన్నారు. ధనవంతులతో పాటు, బీదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు.తమ ప్రభుత్వం రైతులు, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని ,ఇందులో భాగంగానే ఉచిత బస్సు, 500/ రూపాయలకే ఎల్పీజీ సిలిండర్, గృహ జ్యోతి, రైతులకు బోనస్, రైతు భరోసా వంటి పథకాలన్నింటిని అమలు చేయడం జరుగుతున్నదని, ఈ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని తెలిపారు. మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తిరుమలగిరి సాగర్ స్పెషలాఫీసర్, ఏపీ డి శారద, మాజీ జెడ్పిటిసి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్ తదితరులు మాట్లాడారు.గృహనిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్,స్థానిక తహశీల్దార్ తదితరులు ఉన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు తహసిల్దార్ కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన భూమి రెగ్యుల రైజేషన్ పైలట్ ప్రాజెక్ట్, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సమీక్షి ంచారు. పైలెట్ ప్రాజెక్టు కింద అర్హులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎం ఎల్ ఏ కోరారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,శాసన సభ్యులు చౌకధర దుకాణాన్ని ప్రారంభించి సన్న బియ్యాన్ని పంపిణీచేశారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ చరిత్రత్మకం

**నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్**

**ఏప్రిల్ 2 ప్రభాత వార్త:** తిప్పర్తి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని తిప్పర్తి మండల కేంద్రంలోని నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ తిప్పర్తి తాసిల్దార్ పరశురాములు ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా జూకూరి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా చేయడమే అన్నారు . ఈ పథకం ద్వారా అర్హత కళా కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలి గురికాకుండా పోషకారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకులకు తావు లేకుండా అధికారులు తగు చర్యలు తీసు కుంటారని అన్నారు సన్న బియ్యం రాకతో మహిళలు రేషన్ షాపులకు భారీగా తరలిరావడం ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో పథకాలు తీసుకొచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదని అన్నారు మన ప్రజా ప్రభుత్వంలో మంత్రి కోమటిరెడ్డి సహకారంతో నలగొండ నియోజకవర్గంలో పాటు తిప్పర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ ఎంపీటీసీలు ఎల్లయ్య. కిన్నెర అంజయ్య. డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రావుల లింగస్వామి గౌడ్. నెమలి శ్రీనివాసరెడ్డి. ఆదిమల్ల సురేష్. గుండు శ్రీనివాస్ గౌడ్ ఆదిమూలం ప్రశాంత్. బద్దం సైదులు. ఎస్.కె రహీం . బత్తుల సోమరాజు. వంగూరు గిరి. గుండెబోయిన సైదులు. జాకటి భాస్కర్. చింతకుంట్ల నాగరాజు.



## సన్న బియ్యం పంపిణీ

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 2**

ప్రతి పేద కుటుంబానికి అన్న బియ్యం చేరాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని శ్రీకారం చుట్టారని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. బుధవారం నందికొండ వారి గూడెం, సోమవారిగూడెం ముప్పారం గ్రామాలలో నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి ఎడవల్లి వల్లబ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామేశ్వరం మట్టారెడ్డి ఆలయ చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్ గౌడ్, చరక శంకర్, జైపాల్ రెడ్డి, చరక శ్రీను రమేష్, బసప్ప, రామ లింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.




## నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మేగా జాబ్ మేళా

**జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్**



**నల్గొండ ప్రభాతవార్త ఏప్రిల్ 2** నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ. తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీఖు శనివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలిపారు నల్గొండ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఈ యొక్క అద్భుత అవకాశం సద్వినియోగం చేసుకోగలరుఅర్హతలు .. పదవ తరగతి/ ఇంటర్/ డిప్లమా/ ఫార్మసీ/ డిగ్రీ/ ఇంజనీరింగ్/ ఫీజు స్థాయి విద్యార్థులు వయసు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు వారు మీ యొక్క వివరాలను ఆయా పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు చేసుకోవాలి . ఇట్టి జాబు మేళలో 100కు పైగా కంపెనీలు . 25 వేల వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి . జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13 వేల రూపాయలు ఇవ్వబడును . కావున యొక్క అద్భుత అవకాశం నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు

## రేషన్ దుకాణాలపై నిఘా ఉంచాలి

**నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**కట్టంగూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**




ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని అయిటిపాముల, కట్టంగూర్, ముత్యాలమ్మ గూడెం గ్రామాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఏ కార్డుదారుడైన నివాసం ఉండే ప్రాంతంలోని రేషన్ షాపులో సన్న బియ్యం పొందవచ్చు అని తెలిపారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందున అన్ని చౌక దుకాణాలపై నిఘా ఉంచాలని ఈ సందర్భంగా రెవెన్యూ సివిల్ సప్లయ్ అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞాన ప్రకాశరావు, సివిల్ సప్లయ్ డీటీ రాచకొండ జ్యోతి, ఆర్ఐ సిరిగిరి కుమార్రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ, సాగర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్ పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ఉత్పత్తులపై మహిళలకు అవగాహన

*గరిడేపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :*

నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఉపయోగించడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గడ్డిపల్లి కె.వి.కె ఇంచార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేష్ తెలిపారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికలో భాగంగా షెడ్యూల్డ్ తెగలకు చెందిన 30 మంది మహిళలకు చిరుధాన్యాలతో తయారు చేసే ఉత్పత్తులపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులపై ఆయన అవగాహన కల్పించారు. చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు తదితర వాటితో చేసుకునే బేకరీ ఉత్పత్తులైన రాగి లడ్డు, జొన్న బిస్కెట్లు, జొన్న మురుకులు మొదలైనది తయారు చేసుకోవచ్చు అన్నారు. వీటి ద్వారా మార్కెటింగ్ పై దృష్టి పెట్టి తయారుచేసిన వాటిని విక్రయించి ఆర్థిక స్వాలంబన పొందవచ్చు అన్నారు. శిక్షణ పొందిన అనంతరం మహిళలు గ్రూపుగా ఏర్పడి బేకరీ యూనిట్ పెట్టుకోవాలని ఆయన సూచించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎం సుగంది మాట్లాడుతూ చిరుధాన్యాల తో తయారుచేసిన ఉత్పత్తుల్లో ఉన్న పిండి



పదార్థాలు, మాంసకృత్తులు, వరి, గోధుమ కంటే నెమ్మదిగా జీర్ణమవుతాయని తెలిపారు. ఈ ఆహార పదార్థాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఊబకాయంగా ఉన్న వారికి ప్రధానమైన ఆహారమని తెలిపారు. వీటి తయారీలో చిరుధాన్యాల పిండి, బెల్లం, నెయ్యిని మాత్రమే ఉపయోగిస్తున్నామని, మైదా, పంచదార, డాల్డా లాంటి పదార్థాలు వాడకుండా తయారు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. చిరుధాన్యాలలో కొవ్వులు తక్కువ శాతం లో ఉండటం వలన రక్తంలో కొవ్వు శాతాన్ని తగ్గిస్తుందని, రక్తపోటుతో బాధపడే వారికి ఇవి మంచి ఆహారమని అను తెలిపారు. చిరుధాన్యాల పై పొరల్లో ఉన్న ఫైట్ న్యూట్రియన్స్ ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడతాయని ఇవి రోగ నిరోధక శక్తి పెరగడానికి తెలిపారు. చిరుధాన్యాలలో ఉండే పీచు పదార్థం రక్తంలోని చక్కెర శాతం తొందరగా పెరగనియ్యకుపోవడం వలన షుగర్ పేషెంట్స్ లకు చక్కర శాతం కంట్రోల్లో ఉండటమే కాక త్వరగా ఆకలి కాకుండా ఉంటుందని వివరించారు. ఆసక్తిగా ఉన్న మహిళలకు శిక్షణ, సలహాలు, సూచనలను ఎల్లప్పుడూ అందిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన రాణి చిరుధాన్యాల బేకరీను పెట్టుకొని నిర్వహిస్తుందని, తన అనుభవాలను శిక్షణ పొందుతున్న మహిళలతో పంచుకున్నారు.

## దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రియల్02,ప్రభాతవార్త:*

హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామములోని అతి పురాతనమైన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన పాలక మండలి తో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,గోపాలపురం ఆలయ ఈఓ చలపతి లు ప్రమాణం చేయించారు.బుధవారం ఆలయప్రాంగణము లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాలకమండలి చైర్మన్‌గా ఎల్లంశెట్టి మంగులు,దర్మకర్తలుగా కమతం సత్యనారాయణ,ఎలకరాజుల నాగయ్య,మేడి నారాయణమ్మ,ఎక్స్ అఫిషియో మెంబరుగా ముడుంబ దామోదరాచార్యులు ప్రమాణ స్వీకారము చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన రాష్ట్ర పిసిసి మెంబర్ దొంగరి వెంకటేశ్వర్లు,జిల్లా మైనారిటీసెల్ అధ్యక్షులు యండి నిజాముద్దీన్ లు మాట్లాడుతూ పురాతన ఆలయాలను,వాటి పోషణకు దాతలు ఇచ్చిన భూములను కాపాడాలని,దేవాలయము అభివృద్ధి చేయుటకు ఆలయకమిటీ కృషి చేయాలని సూచించారు. చైర్మన్ ఎల్లంశెట్టి మంగులు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఆలయఅభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఆలయపునర్నిర్మాణం పెండింగ్ పనులు దాతల సహకారంతో పూర్తి చేసి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడతానని, ఆలయ భూముల కౌళ్ళు సకాలంలో వసూలు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.అనంతరము ఆలయ ప్రాంగణములో శ్రీనివాస పురం గ్రామమునకు చెందిన ఎలమంచిలి శ్రీనివాసచౌదరి ఆర్థికసహాయముతో నూతనంగానిర్మిస్తున్న కళ్యాణ మండపమునకు భూమిపూజ చేశారు. కార్యక్రమములో తన్నీరు మల్లిఖార్జున్‌రావు,మాజీ యంపిటిసి వల్లభనేని విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి,చలమల రాఘవయ్య,అరుణ్‌కుమార్ దేష్ముఖ్,ఈడ్పుగంటి వెంకటేశ్వర్లు,కట్ట గోపాలరావు,చామకూరి గురుపాదం,వీరబాబు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును సందర్శించిన బిజెపి నాయకులు



*హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని 15వ వార్డులో రేషన్ షాపు ను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కొండ హరీష్ గౌడ్ జిల్లా నాయకులు గుండా గోపి, మేళ్లచెరువు లక్ష్మణ్ లు సంద ర్శించి పేదలకు సన్న బియ్యం అందించిన ప్రధాని మోడీ కి కృత జ్ఞత కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ఈ రోజు పేదలకు అందిస్తున్న టువంటి సన్నబియ్యం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గరిబ్ అన్న కళ్యాణ్ యోజన లో భాగంగా ప్రతి పేదవాడు కూడా కడుపునిండా తినాలి అని సంక ల్పించి ఈ యొక్క పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నా రు. కేంద్ర ప్రభుత్వం సన్నబియ్య ము ప్రతి కేజీకి 40 రూపాయలు కేటాయించడం జరుగుతుందని తెలిపారు కావున ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు కూడా సద్వినియో గం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో రేషన్ షాప్ డీలర్ విజయ కుమారి స్థానిక సన్న బియ్యం వినియోగదారులు పాల్గొన్నారు.

## భగీరథ నీటి సరఫరా లో అంతరాయం

### నియోజకవర్గంలోని 75 గ్రామాలకు నీటి సరఫరా నిలుపుదల

*హుజూర్నగర్ (గరిడేపల్లి), ఏప్రిల్ 2, ప్రభాతవార్త*

హుజూర్నగర్ నియోజకవర్గంలోని 75 ఆవాస గ్రామాలకు నాలుగు రోజులపాటు భగీరథ తాగునీటి సరఫరా నిలిపివేయనునట్లు మిషన్ భగీరథ గ్రిడ్ కోదాడ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అభినయ్ బుధవారం తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గంలోని 5 మండలాలలో ఉన్న 75 గ్రామాలకు ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. 7 తేదీ ఉదయం నుంచి యధావిధిగా భగీరథ తాగునీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. మట్టపల్లి లో ఉన్న మిషన్ భగీరథ పంపింగ్ సామర్థం పెంచేందుకు కొత్త 175 హెచ్.పి సామర్థం గల పంపులను బిగించే పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. దీనివల్ల హుజూర్నగర్ నియోజకవర్గంలోని మట్టంపల్లి మండలంలోని 40 గ్రామాలకు హుజూర్ నగర్ మండలంలోని ఏడు గ్రామాలకు, పాలకవీడు మండలంలోని 15 గ్రామాలకు, గరిడేపల్లి మండలంలోని 11 గ్రామాలకు, మేళ్లచెరువు మండలంలోని రెండు గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా వచ్చే తాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. కొత్త పంపులు ఏర్పాటు చేయటం పూర్తయిన అనంతరం 7 తేదీ నుంచి యధావిధిగా తాగునీటి సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు.

## ఏఐటీయూసీ అధ్యక్షులుగా రమేష్

*గరిడేపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :*



ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడుగా బెజ్జం రమేష్ ఎన్నికైనట్లు మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డిలు బుధవారం తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా నందిపాటి వినోద్, ప్రధాన కార్యదర్శిగా నెమలి వీరయ్య, సహాయ కార్యదర్శిగా ఆనందరావు, కోశాధికారిగా పిట్ట శ్రీను తో పాటు గౌరవ అధ్యక్షులుగా ఎడవల్లి వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా ఎస్.కె పెద్ద మస్తాన్, మాచర్ల రవి, కమిటీ సభ్యులుగా మైసయ్య సతీష్ రామకృష్ణ లు ఎన్నికైనట్లు వారు ప్రకటించారు.

## సీతారామ కళ్యాణానికి మహిళా భక్తుల సేవలు



*గరిడేపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :*

గరిడేపల్లి లోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం కోసం అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. మహిళా భక్తులు సహజ గంగా పసుపు కొమ్ములను కొట్టి పసుపును బుధవారం తయారు చేశారు. స్వామివారి కల్యాణానికి అవసరమయ్యే వస్తువులను సహజసిద్ధమైనవి సమర్పించేందుకు మహిళా భక్తులు గత వారం రోజులుగా వివిధ రకాల సేవలను చేపడుతున్నారు. ప్రతిరోజు ఉదయం భజనతో పాటు గోటి తలంబ్రాలు, పసుపు కొట్టడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మహిళా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలు అందిస్తున్నారు. కార్యక్రమంలో మహిళా భక్తులు బొంత నాగమ్మ, పోలిశెట్టి ధనమ్మ, ఓరిగంటి సుజాత, గుంటూరు నాగమణి, పైడిమర్రి శైలజ, ముచ్చర్ల సునీత తో పాటు పలువురు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## స్త్రీశక్తి జాతీయ పురస్కారం అందజేత



*హుజూర్‌నగర్ రూరల్,ఏప్రియల్02,ప్రభాతవార్త:*

ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ బాధ్యతో పాటు అంకితభావంతో సమాజసేవ లో పాల్గొని ఆదర్శంగా నిలవాలని విన్నపం ఒక పోరాటం ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు.బుధవారం హుజూర్‌నగర్ ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో పిండిప్రోలు లావణ్య కు స్త్రీశక్తి జాతీయ పురస్కారం అందజేశారు.లీలావతి మాట్లాడుతూ లావణ్య ఎంపీడీవో గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే పలుసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు.ఈ సంధర్భంగా సిడిపివో రాయపూడి వెంకటలక్ష్మి శాలువతో సన్మానించి,సావిత్రిబాయి పూలేఫౌండేషన్ తరుపున ప్రశంస పురస్కార పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ సారెడ్డి సోమమ్మ,ఏపిఒలు శైలజ,అరుణ,నాగమణి,ఎంపీడీఓ ఆఫీస్‌సిబ్బంది సాయిలక్ష్మి,పరిమళారాణి, సుజాత,ఉమాతదితరులుపాల్గొన్నారు .

## సమాజ సేవకు సహకారం అందించాలి

*గరిడేపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :*

సమాజ సేవను అందించేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకారాన్ని అందించాలని గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్ కోరారు. గరిడేపల్లిలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం వాసవి క్లబ్, రీజినల్ చైర్మన్ బెలిద భరత్ పుట్టినరోజు సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉండటమే కాకుండా అనేక సేవా కార్యక్రమాల్లో వాసవి వనిత క్లబ్ లు పాలుపంచుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో సేవా కార్యక్రమాలను చేపట్టిన వారికి ప్రతి ఒక్కరూ చేయూతనందించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లి పుష్పలత, ప్రధాన కార్యదర్శి ఇలీంద్ర సురేష్, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరంగం ప్రసాద్, కందిబండ కృష్ణమూర్తి పలువురు మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తాం

మిర్యాలగూడ. ఏప్రిల్ 2 ప్రభాతవార్త :
విద్యుత్ శాఖ ఉద్యోగులు తమ విధి నిర్వహణతో పాటు, సామాజిక సేవా దృక్పదంతో వాళ్ల సేవా కార్యక్రమాలు విద్యుత్ బీసీ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖ రెవెన్యూ ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సహితో విద్యుత్ శాఖ సేవా బృందం ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ప్రత్యేక సేవ బృందంగా ఏర్పడి నల్లమల అడవి ప్రాంతంలో చెంచు గిరిజనుల జీవన ప్రమాణాల పెంపు కొరకు, తద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఒకరోజు సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా ప్రతి చెంచు కుటుంబానికి రూ 5000 ల విలువైన వంటకు సంబంధించిన స్టీలుసామాన్లు, బిందెలు బకెట్లు గిన్నెలు చేనేత దుస్తులు దుప్పట్లు



అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రవికుమార్ , పాండురంగ, కృష్ణ, సతీష్, రాజశేఖర్, విజయ, రాధిక, అరుణ్ కుమార్, వెంకటేష్, శ్రీలత, రామకృష్ణ,ప్రభాకర్ కోటేష్, సర్వేశ్వర్, తదితరులు ఉన్నారు.

# పేదల జీవన ప్రమాణాల పెంపే ప్రజా పాలన లక్ష్యం

ఎమ్మెల్యే జయ వీర్. త్రిపురారం. ప్రభాతవార్త:
ప్రజలు ఎంతో నమ్మకంతో తమకు అప్పగించిన అధికారాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ప్రథమంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని నీలాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఘంటారావు క్యాంపు గ్రామంలో తహసిల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్న దొడ్డు బియ్యం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా దొడ్డిదారి పడుతుందని గ్రహించిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలందరూ ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన మెజార్టీ మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు 2500 రూపాయల పథకాన్ని త్వరలో అమలు



చేయనున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ము డి మాళ్ల బుచ్చిరెడ్డి, దానవత్ భాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుములశ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బి.నరేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, ఎం.ఆర్.ఐ గుండెబోయిన సైదులు యాదవ్,నాయకులు ఆలంపల్లి జానయ్య, ధనావత్ పద్మ, అంబటి రాము, సోమయ్య, వీరయ్య, ధర్మ నాయక్,బాలకృష్ణ, వెంకట్రాం నాయక్ తదితరులున్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తూ చేసుకోవాలి

### ఎమ్ పి డీ ఓ తిరుమల స్వామి

.మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాత వార్త.
రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి ఇడబ్ల్యూఎస్ కేటగిరి కి చెందిన, యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని,రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదని రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలెను. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు ఉండవలెను. వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు కలిగి వుండాలని,రూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ రూ. 1 లక్ష లోపు రుణం 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం రూ. 1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ 20 శాతం బ్యాంకు రుణం రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం 70 శాతం రాయితీ 30!! బ్యాంకు రుణాలకు,కొత్తగా దరఖాస్తు చేయదలుచుకున్న వారు కూడా ఎంపీడీ ఓ కార్యాలయం లో కాని, మీ సేవ కేంద్రాలలో దరఖాస్తూ చేసుకొని,



దరఖాస్తూ ఫారాన్ని తిరిగి ఎం పి డీ ఓ కార్యాలయంలో అందచేయాలనీ ఎమ్ పి డీ ఓ తిరుమల స్వామీ తెలిపారు. దరఖాస్తూ దారుడు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయం సర్టిఫికేట్, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫికేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకముల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్ ఫోటో సైజు ఫోటోలతో అందచేయాలనీ తెలిపారు.

## ముగిసిన పదవ తరగతి పరీక్షలు.

మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాతవార్త
మండలం లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా బుధవారం సాంఘిక శాస్త్రం పరీక్షతో ప్రధాన పరీక్షలు ముగిసినట్లు ఎంఈఓ సి ఎచ్ వెంకటమ్మ తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగాముగిసినట్లు తెలిపారు.

## మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు.

మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాత వార్త
మాడుగులపల్లి,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, అద్దంకి నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పై ఎండల తీవ్రత దృష్ట్యా పాద చారులకు, వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల, వేసవి దాహం తీర్చాలనే సదుద్దేశం తో చలివేంద్రాన్ని ఏర్పాటుచేయగా ఈ మంచి నీటి చలివెంద్రాన్ని ఎస్ ఐ క్రిష్ణయ్య చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో తిరుమల స్వామి, ఎమ్ పి ఓ సంగీత, మాడుగులపల్లి పంచాయతీ కార్యదర్శి ఖాసీం,కాంగ్రెస్ నాయకులు పుల్లెంల సైదులు,ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణి

.మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాతవార్త.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా తీసుకొని, పేదలకు కడుపునిండా మూడు పూటలు తినాలనే సదుద్దేశ్యం తో ప్రారంభించగ, బుధవారం నాడు మండలం లోని కన్నెకల్ గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని, టీ పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లోతహసీల్దార్ సురేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కన్నెకల్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న యాదవ్, కొండేటి శంకర్, బోడ యాదయ్య, చింత రెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మిర్యాలగూడ వార్త

## 14లోగా అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలి

### -అడవిదేవులపల్లి ఎంపిడిఓ మాతంగి రమేష్

మిర్యాలగూడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త




అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాల ఏర్పాటు కొరకు వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించేఆర్థిక సహాయం నిమిత్తం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణకు మండల పరిషత్ కార్యాలయంలోహెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు అడవిదేవులపల్లి ఎంపిడిఓ మాతంగి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఅభ్యర్థులు తమ దరఖాస్తులు అంతర్జాలంలో నమోదు చేసిన అనంతరం అంతర్జాల దరఖాస్తు ఫారంతో పాటు అవసరమైన దృవపత్రాలను జత చేస్తూ నిర్ణీత సమయంలో హెల్ప్‌డెస్క్‌లో సమర్పించాలన్నారు. గత నెల 15న రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్‌యువ వికాసం 2025 పథకానికి వ్యవసాయేతర రంగాలకు 21 నుండి55 సంవత్సరాల వయసున్న ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబిసి, ఈడబ్ల్యూఎస్ కేటగిరిలకు చెందిన యువతీయువకులు నిర్ణత సమయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యావంతులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కొరకు ప్రభుత్వంప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఈనెల 14లోగా అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వ్యవసాయ సంబంధిత పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల వయస్సు వారు వ్యవసాయ రంగాలకు సంబంధించినపథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు అధార్‌కార్డు, రేషన్‌కార్డు, అదాయ, కులదృవీకరణపత్రాలతోపాటు రవాణా రంగానికి సంబంధించిన పథకాల కొరకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకొరకు పట్టాదారు పాస్‌పుస్తకం, వికలాంగుల కొరకు సదరు సర్టిఫికెట్ తదితరములను సమర్పించాలన్నారు. అర్హులైన నిరుద్యోగయువతి యవకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అయన వెంట కార్యాలయ సిబ్బంది శంకర్‌లున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

త్రిపురారం. ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు ఆవరణలో స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహసిల్దార్ గాజుల ప్రమీల లు స్థానిక పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేందర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ అవసరాల కొరకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు పలు ప్రభుత్వ కార్యాలయాల పనుల్లో నిమిత్తం వస్తున్నందున వేసవిలో వారి దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు అలుగు పళ్ళు దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ మహేష్ లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్య మంగళ స్వరూపులకు పంచామృతాభిషేకాలు

### రెండవ రోజు చేరిన సీతారామచంద్రస్వామి ప్రతిష్ట మహోత్సవాలు

నేరేడు చర్ల ఏప్రిల్2 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలోఅంగరంగ వైభవంగా జరుగుతున్న సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవాలు బుధవారం రెండవ రోజుకు చేరుకున్నాయి. ఆలయ నిర్మాణ కమిటీ పర్యవేక్షణలో వేద పండితులు ఇరువంటి నరేంద్ర శర్మ , రేవూరి శివకుమార్ శర్మ, ఇరువంటి వెంకటరమణ శర్మ, సత్యనారాయణ శర్మ, జున్నా భట్ల కిషోర్ శర్మల ఆధ్వర్యంలోఅత్యంత భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరుగుతున్నాయి, రెండవ రోజు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, గోపూజ, పంచాంగ వ్యాధి వాసములు, పంచామృతాభిషేకాలు, జలాధివాసము, ప్రభుత బలి, హోమములు, పలువురు దంపతులు పీటలపై కూర్చొని హోమాల లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దేవతా మూర్తులకు ,మూల విరాట్




లకు, ధ్వజ స్తంభాలకు తాము వెంట తెచ్చుకున్న ఆవు పాలు, ఆవు నెయ్యి, తేనే తదితర పంచామృతాలతో సతీ సమేతంగా స్వహస్థాలతో అభిషేకం చేసిపులకించి పోయారు. సాయంత్రం దాన్యశయ్యధివాసములు, నీరాజనం మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు, ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పొనుగోటి భుజంగరావు, కార్యదర్శి అరిబండి శ్రీరామయ్య, కోశాధికారి కట్ట శ్రీనివాసరావు, కట్ట రామారావు, కట్ట కృష్ణారావు, అరి బండి చిన్న సీతయ్య, ఆరిబండి సురేష్, అరి బండి భూషయ్య, పారేపల్లి సత్యనారాయణ, దొంగరి వెంకటేశ్వర్లు, నాగులపాటి శ్రీనివాస్, నల్లమల్ల శ్రీనివాస్, కట్ట ప్రసాద్, కట్టపరమయ్య, రాచకొండ శ్రీనివాసరావు, కట్ట మధు, నల్లమల రాకేష్, కట్ట చిన్న సీతయ్య, మామిడి నరసయ్య, శరం సెట్ల సాంబయ్య, యర్ర మాద సాగర్, కటికొల శ్రీనివాస్, యర్ర మాదగిరి, అప్పారావు, మామిడి వెంకటేశ్వర్లు, అరి బండి కిరణ్, కట్ట ప్రవీణ్, కట్ట రాజీవ్, మోటూరి శ్రీరామ్, మందారపు సురేష్, అల్లా అనిల్, కటికొల వెంకటేశ్వర్లు, మధు కుమార్, శ్రీనాథ్, రామకృష్ణ, అరిబండి జోగారావు తదితరులు పాల్గొన్నారు,

# సన్న బియ్యం లో 5 కిలోలు కేంద్రానివి, ఒక్క కిలో మాత్రమే రాష్టానివి

### జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

నేరేడుచర్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తమ పథకమని ఆర్భాటంగా ప్రారంభించిన సన్నబియ్యం పథకం పంపిణీలో కేంద్ర ప్రభుత్వానివి ఐదు కిలోలు రాష్ట్ర ప్రభుత్వానికి కేవలం ఒక కిలో మాత్రమేననిబిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు, బుధవారం నేరేడుచర్లలోపట్టణ బిజెపి నాయకులు , కార్యకర్తలు అభిమానులతో కలిసి పలు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ని పరిశీలించి న సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వాటాఒక కేజీకి 40 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం వాటా కేవలం



పది రూపాయలెనని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు,అన్ని రేషన్ షాపుల వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం మోడీ ఫ్లెక్సీ ని , తగిన సైజులో, ప్రజలకు కనపడేలా పెట్టాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పార్టీ చెప్పే అబద్దాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని త్వరలో రాబోవు సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు తగిన బుద్ది చెప్తారని నియోజకవర్గంలో ఉన్న ప్రతి బిజెపి బూత్ అధ్యక్షులు ప్రతి రేషన్ షాపుకి వెళ్లి ఒక వ్యక్తికి ఇచ్చే 6 కేజీల బియ్యం లో కేంద్రం ఇస్తున్న 5 కేజీల గురించి ప్రజలకి తెలిసేలా కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు నర్రి. నాయక్, జిల్లా కన్వీనర్ సంకలమద్ది. సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల. వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల. నరేందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్ అంబటి నాగేశ్వరావు, కాంపెల్లి. నారాయణ రెడ్డి,చింతకుంట్ల.రాజేష్ రెడ్డి,దేవిరెడ్డి.నాగిరెడ్డి, జూలూరి అశోక్, కాల్వ.సైదులు తదితరులు పాల్గొన్నారు

# సన్నబియ్యం లో రాజకీయం చేస్తున్న పార్టీలకు గుణపాఠం తప్పదు

నేరేడుచర్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబం సన్న బియ్యంతో కడుపునిండా భోజనం చేయాలని ప్రారంభించిన సన్నబియ్యం పథకంలో రాజకీయాలు చేస్తున్న పార్టీలకు గుణపాఠం తప్పదని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి హెచ్చరించారు, బుధవారం నేరేడుచర్ల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వానిదే అత్యధిక వాటా ఉన్నదని ప్రకటిస్తున్న బిజెపి, ఆ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు,మత రాజకీయాలు చేస్తూ, కుల, మతాల మధ్యన చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకొనే బిజేపీ పార్టీ రాష్ట్రంలో ప్రజాపాలన చేపడుతున్న కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు, రాష్ట్రంలోని పేద ప్రజల కడుపు నింపడం కోసం కాంగ్రెస్ పార్టీ సన్నబియ్యం పంపిణీ చేస్తూంటే వాటిలో కూడా బిజేపీ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించే వారికి గత శాసన సభ ఎన్నికల్లో బిజేపీ పార్టీ నుంచి పోటీచేస్తే కనీసం మూడు వేల ఓట్లు కూడారాలేదని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం పథకాలు అందించే విధంగా చూస్తున్నామని అన్నారు. కొంత మంది ఆదారాలు లేకుండా సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతున్నారని, వాటిని చూసి మా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఊరుకోరని అన్నారు.

కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే పోస్టులు పెడితేవారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి న బాధ్యత పోలీస్ లకు ఉందన్నారుఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ రుణపంగనాగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్ బాబు, మాజీ సర్పంచులు ఆకారపు వెంకటేశ్వర్లు, మలిగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, చింతమల్ల సైదులు,జంగిలి వెంకటేశ్వర్లు, మండల ఎస్ టి సెల్అధ్యక్షులు పాండు నాయక్, కిసాన్ సైల్ అధ్యక్షులు కత్తి శ్రీనివాస్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్తియాక్, కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, కుంకు శ్రీనివాసరావు, కర్రీ సూరిబాబు, గుంటూరు శ్రీనివాస్, గజ్జల కోటేశ్వరరావు,గంట సైదులు, మచ్చ రవి, గొప్పగానిమారయ్య గౌడ్, డీసీఎం నాగరాజు, ఊటుకురి నటరాజ్, సిద్ధపంగు రామకృష్ణ, వీర బాబు,సాయి, సతీష్, వినోద్, మచ్చ రవీంద్ర కుమార్, పాల్వాయి గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, ఉప్పల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# హుజూర్ నగర్ వార్త

## నిరుపేదల కుటుంబంలో చిరునవ్వులే కాంగ్రెస్ లక్ష్యం



పాలక వీడు ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నిరుపేదల కుటుంబంలో చిరునవ్వులు కురిపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలక వీడు మాజీ జెడ్ పి టి సి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ అన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని బుధవారం బెట్టే తండాలో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ. పేదవాడి కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ పథకం హుజూర్ నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి కలల పథకం అని అన్నారు. దొడ్డు బియ్యం గతంలో దొడ్డిదారిన బ్లాక్ మార్కెట్ కి తరలించే వారని ఈ పరిస్థితి అధిగమించేలా సన్న బియ్యం పంపిణీ చేస్తే ఇంటిల్లిపాది కడుపారా భుజిస్తారని తలంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి పట్టుబట్టి ఈ పథకాన్ని తీసుకువచ్చారని పేర్కొన్నారు, సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో నాగేష్ శివాజీ మంగ్య నాని కిషన్ వినోద్ విక్రం నాగేశ్వరావు రమేష్ సుదీర్ బాలు రాములు సైదులు పాల్గొన్నారు.

## ముగిసిన పది పరీక్షలు




నేరేడుచర్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు బుధవారం ముగియడంతో నేరేడుచర్ల లో పరీక్షలు రాసిన విద్యార్థులు ఆనందోత్సాహలతో స్వగృహాలకు తరలి వెళ్లారు, గతనెల 21 నుండి నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు నేటితో ముగిశాయి, నేరేడుచర్ల పట్టణంలో నేరేడుచర్ల ,పాలకీడు మండలాల్లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాశారు, పరీక్షలు ముగియడంతో ఇప్పటివరకు కలిసి చదువుకున్న అనుభవాలను తీపి గుర్తులను గుర్తు చేసుకొని హాస్టల్లో ఉన్న విద్యార్థులు తమ సామాగ్రిని తీసుకొని గ్రామాలలోని గృహాలకు తరలి వెళ్లారు, వేసవికాలం సెలవుల్లో ఆటపాటలతో స్నేహితులతో బంధువులతో కలిసి ఉండే విధంగా విద్యార్థులు ఉత్సాహంగా తరలి వెళ్లారు

## 108 వాహనంలో ప్రసవించిన మహిళ

గరిడేపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మర్రికుంట గ్రామానికి చెందిన శ్రావణి బుధవారం 108 వాహనంలో ప్రసవించింది. శ్రావణి కి ఉదయం ఆకస్మాత్తుగా పురిటి నొప్పులు రావడంతో ఆమె భర్త సైదులు 108 వాహనానికి కాల్ చేశారు. సిబ్బంది హుటా హుటిన మర్రికుంటకు చేరుకుని పురిటి నొప్పులు పడుతున్న శ్రావణిని సూర్యాపేట ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది డెలివరీ చేశారు. పుట్టిన పాపకి పల్స్ లేకపోవడంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే 108 సిబ్బంది పాపకి సిపిఆర్ చేయడంతో తిరిగి మళ్లీ పల్స్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. సూర్యాపేట వైద్యులు వెంటనే చికిత్స అందించారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. 108 సిబ్బంది నాగరాజు పైలెట్ రషీద్ లను కుటుంబ సభ్యులు అభినందించారు.

## రాజాపేటలో డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షల బహిష్కరణ



రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నుండి ప్రారంభమైన డిగ్రీ సెమిస్టర్ ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించాలని తెలంగాణ అఫ్లియేటెడ్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్‌మెంట్ పిలుపు మేరకు రాజాపేట లో ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరిస్తున్నట్లు శ్రీ సరస్వతీ డిగ్రీ కళాశాల రాజాపేట ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కళాశాల ఎదుటఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అధ్యాపకులు, విద్యార్థులు నిరసన తెలిపారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయకపోవడంతో కళాశాలల యాజమాన్యాలునాలుగు సంవత్సరాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

## దరఖాస్తులకు కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం లేవు



రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ యువజన పథకం దరఖాస్తు చేసుకునే వారికి కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరంలేదని తహసీల్దార్ ఇంద్రకర్ అనిత తెలిపారు. బుధవారం రాజాపేట తహసీల్దార్ కార్యాలయంలో అన్ని కులాల వారితో, పార్టీల బాధ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో ఉన్న కుల ధ్రువీకరణ పత్రం జత చేయవచ్చునని, రేషన్ కార్డు ఉన్న వారికి ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరంలేదని, తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దని తహసిల్దార్ చెప్పారు.

## సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఇబ్బంది పడొద్దు

తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



కులము ఆదాయము సర్టిఫికెట్ల కోసం ప్రజలు ఇబ్బంది పడొద్దని తహసిల్దార్ దేశ్యా నాయక్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం కులము, ఆదాయం సర్టిఫికెట్ల కోసం దరఖాస్తుదారులు ఇబ్బంది పడొద్దని అన్నారు. 2014 రాష్ట్రం ఏర్పాటు తర్వాత జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రాలు సరిపోతాయని అన్నారు. రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయ ధ్రువీకరణ పత్రం ప్రస్తుత సంవత్సరం అవసరం లేదని అన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రమే కొత్త ఆదాయ ధ్రువీకరణ పత్రం తీసుకోవాలన్నారు . ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులందరికీకులము, ఆదాయము, నివాస ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు అన్ని గ్రామాల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు రేషన్ డీలర్లు సన్న బియ్యం మాత్రమే అమ్మాలని ,గతంలో మిగిలిన దొడ్డు బియ్యం అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ ఐ జహంగీర్, పాల్గొన్నారు

## విద్యుత్ సమస్య పరిష్కారం

తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



దయ్యం బండ తండా లో ఓవర్ లోడ్ కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తండావా సులు బుధవారం విద్యుత్ అధికా రి బిక్షపతి దృష్టికి తీసుకురావ డంతో వెంటనే స్పందించి 25 కే.వి ట్రాన్స్ఫారంను అందించి విద్యుత్ సమస్యను పరిష్కరించారు తండావాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ సాయి కృష్ణ, మాజీ వార్డు సభ్యుడు సుధాకర్ నాయక్, పాల డైరీ చైర్మన్ మహేందర్ నాయక్, రాము నాయక్, దివిజ సంతు, ప్రకాష్ పాల్గొన్నారు

## దూది వెంకటపురంలో 70 గడ్డిమోపులు దగ్ధం



రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామం చెందిన రైతు నకిర్త ఆంజనేయులుకు సంబంధించిన గడ్డిమోపులు, స్టార్టర్ బాక్స్ ను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం దగ్ధం చేశారు. వ్యవసాయ బాయి వద్ద పనులు ముగించుకుని ఉదయం 11 గంటలకు రైతు ఆంజనేయులు ఇంటికి పోయిన తర్వాత గుర్తుతెలియని వ్యక్తులు సుమారు పదివేల రూపాయల విలువైన 70 గడ్డిమోపులను సమీపంలో ఉన్న స్టార్టర్ బాక్స్ ను దగ్ధం చేసినట్లు చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేస్తున్నారు.

## స్క్రైబ్ తో ఎస్ఎస్సి పరీక్షలు రాసిన అనన్య

రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన పాముకుంట విద్యార్థిని గంధమల్ల అనన్య స్క్రైబ్ చిక్క శ్రీరామ్ తో ఎస్ఎస్సి పరీక్షలు విజయవంతంగా రాశారు. గత నెల 21వ తేదీన ప్రారంభమైన ఎస్ఎస్సి పరీక్షలు బుధవారం ముగియడంతో చివరి రోజు సాంఘిక శాస్త్రం పరీక్ష రాసిన అనంతరం గంధమల్ల అనన్య తన సంతోషాన్ని మీడియాతో పంచుకున్నారు. అన్ని సబ్జెక్టులు మంచిగా రాసినట్లు ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ మార్కులు కూడా సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. స్క్రైబ్ చిక్క శ్రీరామ్ పూర్తి సహకారంతో పరీక్షలు చక్కగా రాసినట్లు ఆయన సహకారం మరువలేనిదని అన్నారు. ఎంఈఓ చందా రమేష్ సహకారం జీవితంలో మరువలేనిదని ఎస్ఎస్సి పరీక్షలు విజయవంతంగా రాసేందుకు తాను ఎంతో సహకరించినట్లు అనన్య చెప్పారు. స్క్రైబ్ ఏర్పాటు చేసినందుకు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.

## రాజపేట సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి



రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాజాపేట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద అధికారికంగా నిర్వహించి చిత్రపటానికి తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్ఐ రమేష్, నరసింహ, అన్ని పార్టీల నాయకులు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాజాపేటలోని మహాత్మా గాంధీ కూడలి వద్ద నిర్వహించిన కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయసాధనలో అందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

## సన్న బియ్యం పంపిణీ

రాజాపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో ప్రారంభించారు. పట్టణ కేంద్రంలోని రెండు రేషన్ షాపులలో తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత, ఇతర గ్రామాల్లో న్యాయ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి పలుచోట్ల గ్రామపంచాయతీ కార్యదర్శులు ప్రారంభించారు. రఘునాథపురం గ్రామంలోని ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించగా కార్యదర్శి పవన్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్, తాజమాజీ సర్పంచ్ గడిపెల్లి శ్రావణ్ కుమార్, తాజమాజీ ఎంపీటీసీ బుడిగే రేణుకా పెంటయ్య, యూత్ అధ్యక్షుడు కటకం ప్రశాంత్, రాజాపేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్ల మహేష్, గవ్వల లక్ష్మి, కటకం గణేష్, కలకుంట్ల సంపత్, బింగి గణేష్, బిడెన శ్రీధర్, గొట్టిపాముల సిద్దిరా మలు, సామల పరమేష్, దొంకెన భాస్కర్, రచ్చ నర్సింలు, ఏంగల్దాస్ యాదగిరి, దూడెం కుమార్, బత్తెం అశోక్, తమ్మలి అశోక్, గణపురం నర్సింలు, బిడెన నరేందర్, కొమ్మగని శాంతయ్య, డీలర్ బిజ్జల రమేష్ లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

తిరుమలపురం గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. తుర్కపల్లిలోని రేషన్ షాప్ లో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ బాయి ప్రారంభించారు ఏఎంసీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీ బాయి, పంచాయతీ కార్యదర్శి, సంఘ బంధం అధ్యక్షురాలు, ఫీల్డ్ అసిస్టెంట్స్ రేషన్ కార్డుదారులు, పాల్గొన్నారు



## పాస్టర్ ప్రవీణ్ ను మృతి పట్ల పూర్తి దర్యాప్తు చేపట్టాలి

ఆలేరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త

విజయవాడ పాస్టర్ పగడాల ప్రవీణ్ ను మృతి పట్ల పోలీసులు పూర్తి దర్యాప్తు చేపట్టాలని ఆలేరు పాస్టర్ నియోజకవర్గం అధ్యక్షులు రేవరేను ఐజాక్ పీటర్ డిమాండ్ చేశారు.. బుధవారం ఆలేరు పట్టణంలో అనుమాన స్పంద మృతిపై, సంతాపం, నిరసన తెలియజేస్తూ రైల్వే గేట్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాజమండ్రి ప్రాంతంలో జరిగినటువంటి పగడాల ప్రవీణ్ దైవజనులు మరణానికి ప్రభుత్వం బాధ్యత వహించి, కుటుంబానికి అండగా నిలవాలని కోరారు..ఈ కార్యక్రమం లో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బక్క ఏలియా,పాస్టర్, వాయిస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పీటర్ బాబు, జనరల్ సెక్రెటరీ ప్రభుదాస్, ట్రెజరర్ రెవరెండ్ సుధాకర్ పాస్టర్, సెక్రటరీ జాన్ జాంగిర్, జీవరత్నం, ప్రభుదాస్, సుధాకర్ వి సుధాకర్, సాల్మన్ రాజు, దేవదానం ,జయరాజు పాస్టర్, పాల్ రెడ్డి, జోసెఫ్ అనిత, క్రిస్టఫర్, విజయ్, హరిబాబు, వివిధ చర్చిలకు



చెందిన క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

తుర్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్స్, కౌసల్య దశరథ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. విద్యార్థులు

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

*తిరుమలగిరి ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకొని హక్కులను కాపాడుకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. బుధవారం నాడు తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన ప్రకారం బడుగు బలహీన వర్గాల తో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచారని ఆయన చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఈ దేశంలో రాష్ట్రంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరుగుతుందని అని చెప్పారు రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు ఆనాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని నేడు ఆ పథకం దేశవ్యాప్తంగా కోట్లాదిమందికి ఉపాధి హామీ కల్పిస్తుందని ఆయన చెప్పారు. భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంది గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నది రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నది అన్నారు దేశ ప్రజలకు సమనహకులు సమాన న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర ఆక్షేపనియంగా ఉంది అన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను



కాలరాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారు అని అన్నారు. ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉన్నది అని అన్నారు. అలాగే దేశంలో ఉన్న ప్రధాని మోడీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ దళిత గిరిజనులకు తీరని అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు ఇటీవల అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఎంతోమంది ఆదివాసులను మోడీ ప్రభుత్వం పిట్టలను కాల్చినట్టు కాల్చివేస్తుందని ఆయన అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార సంస్థ డైరెక్టర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాబు జై భీమ్ జై సంవిదాన్ కన్వీనర్ దరావత్ జుమ్మి లాల్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,మీడియా ఇంచార్జి కందుకూరి లక్ష్మయ్య, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లంల నాగరాజు, నాయిని కృష్ణ, కృష్ణ నాయక్, ఎస్టి సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, దూపటి మల్లయ్య,రామోజీ నాయక్, భాస్కర్ నాయక్, యువజన నాయకులు బోండ్ల వంశీ, కన్వీనర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరిలోపాపన్న గౌడ్ 315వ వర్ధంతి

*తిరుమలగిరి ఏప్రిల్ 2 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఫూలే అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి కార్యక్రమాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహ్నిచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గారు 16వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాధికారం కోసం ఎలాంటి ధన బలం అదేవిధంగా పూర్వ తన కుటుంబ రాజకీయ బలం లేకున్నా నమ్ముకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ మిత్రులు ,నాయకులు కార్యకర్తలతోటే ఒక గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆనాటి ఔరంగాజేబు మీద కొట్లాడి భువనగిరి కోట తో పాటు 26 కోటాలను చేజిక్కించుకొని బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోట మీద కూడా బహుజన జెండాను ఎగరేసిన బహుజన తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు అని అన్నారు. అలాగే ఆత్మగౌరవం కోసం శత్రువుల చేత జిక్కి వారి చేత చంపబడటం కంటే తన బల్లెంతో తన గుండెలో పడుచుకొని



ఆత్మగౌరవాన్ని చాటి చనిపోయిన వీరునిగా గుర్తించాలని, ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని బహుజనులు అంత ఏకమైతే మళ్లీ రాజ్యాధికారం తెలంగాణలో మన వశం అవుతుందని తెలిపారు . పిడిత ప్రజలకోసం పోరాటం చేసి గోల్కొండ కోట ని ఏలిన సర్వాయి పాపన్న గారి ఆశయ సాధనలో ముందుకు సాగుతాం అని అన్నారు ఈ కార్యక్రమం లో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్, సిపిఎం పార్టీ నాయకులు కడెం లింగయ్య యాదవ్. బిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ కుమార్. డాక్టర్ రామచంద్రన్ గౌడ్. డాక్టర్ గిరి గౌడ్. డాక్టర్ సాయి గౌడ్. గిల కత్తుల మల్లయ్య గౌడ్ గిలకత్తుల హనుమంత్ గౌడ్. కారు పోతుల నరేష్ గౌడ్ అనంతుల నరేష్ గౌడ్ కొంపెల్లి వీరమల్లు గౌడ్. పానుగంటి శ్రీను, మురళి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

*తిరుమలగిరి ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని వెలిశాల క్రాసు రోడ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపల అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు ఇలాంటి మహనీయునికి నివాళ్ళు అర్పిస్తూ, ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఆయన చెప్పారు ఆనాడు గౌడ సమాజం కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహావీరుడు సర్వాయి పాపన్న అని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో వెలిశాల గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు దూపటి రాములు గౌడ్ ఆకుల రమేష్ గౌడ్ దుపటి శంకర్ గౌడ్, పల్లె కృష్ణ గౌడ్, కుంభం మహేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యాస జనతా రెడ్డి ఎన్నిక

*.నూతనకల్.. ఏప్రిల్ 02 ప్రభాత వార్త.*



మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస జనతా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ జనతా రెడ్డికి ని యామక పత్రాన్ని అందజేశారు.ఈ సం దర్భంగా ఉపాధ్యక్షులుగా ని యమితులైన జనతా రెడ్డి మాట్లాడుతూ నా ని యామకానికి సహకరించిన స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ కు, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కి ,ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి కి ,రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి కి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని వారు తెలిపారు.



సూర్యాపేట వార్త

# ఆర్థిక సాయం అందజేసిన లైన్స్ క్లబ్

*తిరుమలగిరి ఏప్రిల్ 2 ప్రభాతవార్త.*



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మున్సిపాలిటీ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన కటారి నరసింహా కుటుంబానికి దాత కాకి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా 5016 లు బుధవారం అందజేశారు. పేద కుటుంవానికి అందించిన డబ్బులను నరసింహ కుమార్తె పేరు మీద 5016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేశారు..మరో దాత పద్మారెడ్డి 2000, రూపాయలు లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ 1000రూపాయలు, కాసర్ల జహెంద్ర సింహారెడ్డి జన్మదిన సందర్భంగా 2000 రూపాయలు. మొత్తం 10016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్లు చేసి బ్యాండ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సోమేష్ , కార్యదర్శి గణేష్ , కోశాధికారి రమేష్, రామ చంద్రు గౌడ్, మాజీ అధ్యక్షుడు, పద్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కాకి వెంకటరెడ్డి , సుందర్, బుక్క శ్రీను, అయిత శ్రీను , గిరిగౌడ్ పాల్గొన్నారు.

# జెమిలి ఎన్నికలతో బలపడనున్న ప్రజాస్వామ్యం

*తుంగతుర్తి. ఏప్రిల్ 2. ప్రభాత వార్త*



జమిలి ఎన్నికలతో బలపడనున్న ప్రజాస్వామ్యం అని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబ అన్నారు బుధవారంమండల పరిధిలోని బండ రామారం గ్రామంలోఒకే దేశం ఒకే ఎన్నిక లపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల ఖర్చు తగ్గుతుందని దేశ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు దేశంలో ఎప్పుడూ ఏదో ఒకచోట ఎన్నికల కారణంగా ప్రభుత్వాలు అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించకుండా ఎన్నికలపై మాత్రమే దృష్టి పెట్టడంతో అభివృద్ధి కుంటుపడుతుందనిఅన్నారు. అభివృద్ధి చెందిన అనేక దేశాలలో జమిలీ ఎన్నికలు ఉన్నాయని వన్ నేషన్ వన్ ఎలక్షన్ తో సమయం ధనం వనరుల దుర్వినియోగం తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కోఆర్డినేటర్ సత్యనారాయణ బండ రామారమ్ మాజి సర్పంచ్ గడ్డం ఉప్పలయ్య కత్తుల నరేష్ పూసపల్లి శ్రీనివాస్ బొంకురి నవీన్ లింగస్వామి రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థికసాయం అందచేత

*.మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాత వార్త*

మండలంలోని ఇందుగుల గ్రామంలో కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన పందిరి లక్ష్మమ్మ, ఇండ్ల మణెమ్మ ల ఇరువురి కుటుంబాలకు చెందిన, కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరువురి కుటుంబాలకు చెరి యాభై కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో ఇందుగుల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు కల్లు శ్రీనివాస్ రెడ్డి, బాల్నే ఇంద్రారెడ్డి, తాందరుపల్లి నాగరాజు, పందిరి దయాకర్, కల్లు జగన్ రెడ్డి, ఎస్ కే జానీ, పెరమల్ల నాగయ్య, కోడదల సైదులు, దాసరి సైదులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తాం

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్‌రెడ్డి

*చౌటుప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

చౌటప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో తీవ్రమైన మంచినీటి కొరత నెలకొందన్నారు. తాగునీటి సమస్యలను పరిష్కరించకని పక్షంలో ప్రజలతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని సైతం ముట్టడిస్తామన్నారు. రాజగోపాల్‌రెడ్డి తన పదవుల కోసమే తపిస్తున్నాడు తప్పా ప్రజా సమస్యలను గాలికి వదిలేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యలను ఎన్నికలు వచ్చినప్పుడు తప్పా ఇతర సమయాల్లో ప్రభుత్వానికి గుర్తుకు రావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం, రామనగోని శంకరయ్య, కైరంకొండ అశోక్, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలె చిరంజీవి, రామనగోని దీపిక శంకర్, పాలకూర్ల జంగయ్యగౌడ్, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, ఊడుగు యాదయ్య,



కాసుల వెంకటేశం, రాదారపు సత్తయ్య, కడవేరు పాండు, లువేరు దుర్గయ్య, కట్ట కృష్ణ, గోశిక పురుషోత్తం, తడక సురేఖ, గోశిక నీరజ, ఊడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం ధనుంజయ్య, కడారి ఐలయ్య, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, అమృతం దశరథ, బడుగు కృష్ణ, ఉబ్బు ఆంజనేయులు, బుడ్డ సురేష్, కంచర్ల సరిత, వనం జయశ్రీ, గుజ్జుల సునిత, ఎడ్ల నిర్మల, ఊదరి శారద, బత్తిని విజయలక్ష్మి, బొడ్డు రేణుక, దిండు బాస్కర్, నాగరాజు, రంగయ్య, ఓరగంటి భాను, రమాకాంత్, ఇటుకల దామోదర్‌రెడ్డి, గోశిక బావనరుషి, మల్లేశం, శ్రీశైలం, మొగలయ్య, కడారి ఝాన్సీ, జ్యోతి, సరిత, రామంజమ్మ, మమత, శ్రీలత, శివాని, శిరీష, సుమతి, వెన్నెల తదితరులున్నారు.

# ప్రభుత్వ నిర్బంధాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలి

## సిపిఎం

*చౌటుప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*




ప్రభుత్వ నిర్బంధాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనివర్సిటీ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని నిరసిస్తూ సిపిఎం మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం నిరసన ర్యాలీలు, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకుని విద్యాలయాలకు సంబంధించిన భూముల విక్రయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాల్లో ప్రభుత్వం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, పట్టణ కార్యదర్శి గోశిక కరుణాకర్, బండారు నర్సింహా, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, ఆకుల ధర్మయ్య, కొండె శ్రీశైలం, రత్నం శ్రీకాంత్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, బాతరాజు దశరథ, ఎండి.పాషా, చీకూరి ఈదయ్య, ఎండి.జానీ, శ్రీను, చింతల మణికంఠ తదితరులున్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

*సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని హెచ్‌సియు యూనివర్సిటీలోని 400 ఎకరాలను అమ్మడం దుర్మార్గమని పలువురు సిపిఎం నాయకులు ఆరోపించారు. భూముల విక్రయాన్ని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నారాయణపురంలో నల్ల బ్యాడ్జీలను ధరించి ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించారు. భే షరతుగా ప్రభుత్వం తన నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుంటోజు శ్రీనివాసచారి, దోనూరి నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి,పిట్ట రాములు, జెనిగల నర్సింహా, కర్త్రాల భిక్షం, శివశెట్టి లాలయ్య, రాచకొండ కృష్ణ, బొమ్మగాని శంకరయ్య, కుక్కల అంజయ్య, గంగదేవి భిక్షపతి, బద్దం నర్సిరెడ్డి, రామాంజనేయులు, డి.సత్తిరెడ్డి, చింతకాయల లింగస్వామి, దోనూరి లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళి

*చౌటుప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*




బడుగు, బలహీనవర్గాలను ఏకం చేసి తనకున్న కొద్ది మంది సైన్యంతో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి రాజ్యాధికారాన్ని అందించిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్ అన్నారు. గౌడ యువజన స ం ఘం ఆధ్వర్యంలో మంగళవారం సర్దార్ సరా ్వయి పాపన్న 315వ వర్ధంతిని పురస్కారించుకుని స్థానిక తంగడపల్లి రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, బొడిగె బాలక్రిష్ణగౌడ్, దిండు బాస్కర్, సందగళ్ల సతీష్, ఊడుగు రమేష్‌గౌడ్, తోర్పునూరి రవి, చెరుకు లింగస్వామి, ఉష్కాగుల నాగరాజు, శేఖర్, చెవ్వగోని మహేష్ తదితరులున్నారు.

## కేసిఆర్ కాలనీలో చండీయాగం

*చౌటుప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని కేసిఆర్ కాలనీలో మంగళవారం గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ కాలనీ ప్రజలు చండీయాగం నిర్వహించారు. అనంతరం బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గిర్కాటి నిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, మాజీ సర్పంచు వెల్వర్తి యాదగిరి, కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, దర్శన్, మల్కాజిగిరి కృష్ణ, చిన్నం బాలరాజు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, అల్మాసిపేట కృష్ణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.






# చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి దివీస్ వైద్య పరికరాల అందజేత

*చౌటుప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త*




చౌటుప్పల్ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో-ఆర్డినేటర్ ఆరోగ్య అధికారి డా॥చిన్నా నాయక్ అన్నారు. దివీస్ యాజమాన్యం చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రికి ప్రజల ఆరోగ్యం కోసం రూ.11.77 లక్షలతో సమకూర్చిన వైద్య పరికరాలను మంగళవారం ఆస్పత్రి సివిల్ సర్జన్ డా॥ అలివేలుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు తాము నిరంతరం పాటుపడుతున్నామని, దీనికి దివీస్ తోడ్పాటు అందించడం అభినందనీయమన్నారు. దివీస్ సమకూర్చిన పరికరాలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. దివీస్ లైజన్ ఆఫీసర్ బి.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం అన్ని విధాలుగా ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయడం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా॥దేవేందర్, డా॥సతీష్, రజని, దివీస్ అధికారులు బి.గోపి, ఇ.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగాజాబ్ మేళా

*మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాతవార్త.*




నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష ్యంగా జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ సారధ్యం లో ఈనెల 5న జిల్లా పోలీస్ పె రేడ్ గ్రౌండ్( హెడ్ క్వార్టర్స్) లో నిర్వహినుంచనున్న "యువ తేజం" మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ ఐ క్రిష్ణయ్య తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి నుండి డిగ్రీ, డిప్లో మా, ఐటిఐ నుండి బీటెక్ వరకు అన్ని అర్హతలు గల యువత ఫార్మా, ఐటీ,హెల్తే ర్, రిటైల్, బ్యాంకింగ్ తదితర రంగాలలో 1000 కంపెనీలు 2500 ఉద్యోగాల ఎంపిక కొరకు కేవలం అభ్యర్థులు తమ రెస్యూమ్ పది కాపీలతో పాల్గొనాలన్నారు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా,మీ అర్హతలను బట్టి అదే ప్రాంగణంలో అదేరోజు తుది ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నందున అర్హులైన అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు నిర్వహించే ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనాలన్నారు. జాబ్ మేళాలో పాల్గొనదలచిన అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో అందజేస్తే వారి కొరకు వాహనాన్ని ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు తీసుకువెళ్లను న్నట్లు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

*వలిగొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:*



గత నెల 21 నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. పరీక్షలు ముగియడంతో గత పది సంవత్సరాల నుండి కలిసి మెలిసి చదువుకొనిన విద్యార్థిని విద్యార్థులు విడిపోతున్నామన్న బాధతో ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని ఫోన్ నెంబర్లు తీసుకొని టాటా బాయ్ బాయ్ అంటూ వేడుపుకోలు పలుకుతూ కంటతడి పెట్టుకుంటూ ఎవరి ఇండ్లకు వారు వెళ్లిపోయారు.

## హెచ్ సి యు భూములు, బయోడైవర్సిటీ జోలికి వెళ్తే ఉద్యమిస్తాము

*మోత్కూర్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

400 ఎకరాల స్థలాన్ని జీవన వైవిధ్యాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న హెచ్ సి యు విద్యార్థులపై, లాఠీ చార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఓయూ జేఏసీ ఉద్యమ నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మోత్కూర్ పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 1975 సంవత్సరంలో సిక్స్ ఫార్ములా పథకంలో భాగంగా నాటి ప్రధాని ఇందిరాగాంధీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి దాదాపుగా 2000 ఎకరాలు ఎక్కేటాయించారు నాటి నుండి నేటి వరకు తరుగుతూ వచ్చిందని ఏకంగా నేటి రాష్ట్ర ప్రభుత్వం 400 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు అంటగడుతూ కోర్టు సెలవులను ఆసరాగా తీసుకొని జీవ వైవిధ్యాన్ని నాశనం చేయడానికి పూనుకున్న వారిని అడ్డగించినందుకు హెచ్ సి యు విద్యార్థులను, అరెస్టు చేయడం తగదని అన్నారు. అంతకు మునుపు రామగుండం అటవీ ప్రాంతాన్ని రెండువేల ఎకరాలను నావి రాడార్ స్టేషన్కు అప్పజెప్పి కోట్ల కొద్ది వృక్షాలను నాశనం చేసిన ఘనత రేవంత్ రెడ్డి ది విమర్శించారు. ముఖ్యమంత్రి కాక ముందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఎక్కడ కనిపిస్తే అక్కడ ప్రైవేటు వ్యక్తులకు భూమిని అప్పజెప్పున్నాడని ఆయన విమర్శించారు. ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడాన్ని మానుకోకపోతే ఉద్యమిస్తామని మర్రి అనిల్ కుమార్ హెచ్చరించారు. హెచ్సీయూ విద్యార్థులకు అండగా ఉంటామని అని తెలిపారు

## సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*మోత్కూర్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 315 వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి, ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. దశాబ్దాల క్రితమే రజాకార్లకు భూస్వాములు నిప దిరించి ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.. జనగామ జిల్లా ఖిలాషాపురం లో నిరుపేద కుటుంబం లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గోల్కొండ కోట నుంచి వేములకొండ గుట్టు ను కొంతకాలం స్వాదీనం చేసుకొని పరిపాలించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల యాదవ్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్య గిరి, స్థానిక నాయకులు పట్టూరి అంజయ్య, బీసు యాదగిరి, కురిమిళ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం, విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టు

*వలిగొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రాష్ట్ర ప్రభుత్వ ఆక్రమణ విషయంలో విద్యార్థి సంఘ నాయకులను, సిపిఎం పార్టీ ప్రజాసంఘాల నాయకత్వాన్ని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూముల విషయంలో అక్రమ వేలం వేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, యూనివర్సిటీకి చెందిన 1500 ఎకరాల భూమిని వెంటనే యూనివర్సిటీ కి రిజిస్ట్రేషన్ చేయాలని, యూనివర్సిటీ భూముల రక్షణకై పోరాడుతున్న విద్యార్థి సంఘ నాయకులపై రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నాయకుల పై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తువేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ భూముల విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రకటనలు చేయకుండా ఆ 400 ఎకరాల భూమిని కాపాడేందుకు పార్లమెంట్లో చర్చ జరపాలని రాష్ట్ర ప్రభుత్వం పై కేంద్రం ఒత్తిడి తెచ్చే విధంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. బిజెపి రాజకీయ లబ్ధి కోసం వ్యవహరించకుండా బాధ్యతాయుతంగా యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి చెందే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల వేలం విషయంలో నియంతృత్వంతో వ్యవహరించకుండా పునరాలోచన చేయాలనిహైదరాబాద్ సరిహద్దు ప్రాంతంగా ఉన్న రంగారెడ్డి జిల్లా చుట్టూ అన్యాక్రాంతమైన 18000



ఎకరాల భూములపై కమిషన్ వేసి వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దాని ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని రాబట్టేందుకు ప్రయత్నించాలని, విద్యార్థులకు ఉపయోగపడే యూనివర్సిటీ భూములను వేలం వేసే చర్యలకు స్వస్తి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్కూరి రామచందర్, దుబ్బ లింగం, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు చేగురి నరసింహ, రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, ద్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, మాడుగుల వెంకటేశం, మైసొళ్ల నరేందర్, వనం బాను చందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల,మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

*వలిగొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

:రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెలు, మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, జీఎంపీస్ మండల ఉపాధ్యక్షులు నారి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలలోని గోకారం గ్రామంలో జీఎంపీస్ ఆధ్వర్యంలో కాపరుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీం, రాష్ట్రంలో గత ప్రభుత్వం ప్రారంభించి అమలు చేసిన ఉచిత గొర్రెల పంపిణీ ఈ ప్రభుత్వం గొర్రెల పంపిణీకి బదులుగా నగదు బదిలీ పథకాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయించాలి. గ్రామాలలో విపరీతంగా పెరిగిన వీధికుక్కలు గొర్రెలు, మేకల మందలపైన పడి చంపివేస్తున్నాయి, కాపరులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు కానీ వీటిని ప్రభుత్వం అంచనా వేయడం లేదు దీనికి ప్రభుత్వం గొర్రెల కాపరులకు ఎటువంటి నష్ట పరిహారం ఇవ్వటం లేదు. గొర్రెలు, మేకలకు ప్రభుత్వం ఉచిత బీమా పథకం ప్రవేశపెట్టి చనిపోయిన గొర్రెలకు పదివేల రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలి. వృత్తిరీత్యా ప్రమాదంలో చనిపోయిన గొర్రెల కాపరులకు



పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలిలని, రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పెంపకందారుల సొసైటీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీస్ నాయకులు నారి రామస్వామి, మందుల యాదయ్య, రావుల ఈశ్వరయ్య, నారి నర్సింహ, బీరప్ప, రమేష్, బాలకృష్ణ, కొమ్ము నరేష్, కొండే నర్సింహ, కొండే చంద్రయ్య, కడగంచి శివయ్య, కొమ్ము యాదయ్య, మందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో ప్రశ్నిస్తే అరెస్టులు,కేసులా

*భువనగిరి రూరల్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



:భారతీయ జనతా యువమోర్చా భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల అరెస్టులను వ్యతిరేకి లోని స్థానిక వినాయక చౌరస్తా వద్ద సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. హెచ్ సియు లో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కేసులతో ప్రభుత్వం కట్టడి చేయాలనె ఆలోచనని మానుకోవాలని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 4వందల ఎకరాల పచ్చటి చెట్లను తొలగించడం దారుణమని అన్నారు. యూనివర్సిటీ ఆధీనంలో ఉండే విధంగా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సియూ యూనివర్సిటీ భూములను రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు కట్టబెడుతుంటే చూస్తూ ఊరుకోమని, ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్, నాయకులు మంగు నరసింహారావు, బట్టు క్రాంతి, బూరుగు మణికంఠ, తీరాల శంకర్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, కొల్లి చెలిమ మల్లికార్జున్, రత్నపురం ప్రవీణ్, బోద సామి, రావుల సంతోష్, కొత్త మహేందర్, నరాల రమేష్, బోనగిరి సిద్దు, ముత్యాల సాయికిరణ్. బిజెపి నాయకులు చందా మహేందర్ గుప్తా, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి నీలం రమేష్, లక్ష్మీ నారాయణ, కోటేష్, శ్రీశైలం, కృష్ణ చారి, సంతోష్ నాగరాజు, రామకృష్ణ, ఉషాకిరణ్, సురేష్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

*భువనగిరి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :*



బడుగు బలహీనవర్గాల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్ళాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు బలహీన వర్గాల కులాలను ఏకం చేసి భూస్వాముల నుండి శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ఎస్సీ షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వసంత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, కుల సంఘ నాయకులు, వివిధ శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలకు లోబడి నడుచుకునేలా అవగాహన

### ప్రజల రక్షణ కోసమే పోలీస్

### పోలీస్ ప్రజా భరోసా ఉద్దేశాన్ని వివరించిన ఎస్పి నరసింహ

### జిల్లాలో ప్రతిష్టాత్మకంగా పోలీస్ ప్రజా భరోసా ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జిల్లాలో పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమానికి సంబంధించి జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరులసమావేశంలో మాట్లాడారు. గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు కూడా పోలీసు శాఖను పోలీసు సేవలను అతి చేరువ చేయడం, పౌరులు ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకునేలా చట్టాల గురించి వివరించడం, పోలీసు మీ రక్షణ భద్రత కోసం ఉన్నారు, అవగాహన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల పై, ఇతరుల ఆస్తులపై దాడులు చేయవద్దు అని తెలపడం, సమాజంలో అవగాహన లోపం వల్ల నేరాలకు పాల్పడి జీవితాలను జైలుపాలు చేసుకోవద్దు అనే విషయాలను వివరించడం. గ్రామాల్లో అలజడి వాతావరణం, సమస్యలు సృష్టించే వారిలో మార్పు తీసుకురావడం, సామాజికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని నిర్మూలించడం కోసం, తద్వారా గ్రామాల్లో శాంతియుత వాతావరణం కల్పించి పోలీసు సేవలు అందించడం ఈ పోలీసు ప్రజా భరోసాకార్యక్రమం ఉద్దేశం అన్నారు. దీనికోసం గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను సమర్థవంతంగా పనిచేసేలా చూస్తామన్నారు.ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా సర్కిల్ పరిధిలో ఒక పోలీసు స్టేషన్ పరిధిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో డిఎస్పి పై స్థాయి అధికారి అందుబాటులో ఉండేలా చూస్తూ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తాము. ప్రజలకు భరోసా కల్పించేందుకు నిర్వహించే అవగాహన కార్యక్రమాలను ఎస్పీ తెలిపారు. ప్రజల రక్షణ భద్రత కోసం పోలీసు ఉన్నారని అన్నారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయి. గ్రామంలో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామం అభివృద్ధి చందదని పేర్కొన్నారు.మన గ్రామ వాతావరణం మన పిల్లల, యువత భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది అన్నారు.సమస్యాత్మక గ్రామంగా పోలీసు రికార్డ్ లలో ఒకసారి నమోదైతే పేరు ఎప్పటికీ అలాగే నిలిచి పోతుంది అన్నారు.పెద్దలను చూసి యువత అదే మార్గంలో నడుస్తుంది. సమస్యలు సృష్టిస్తారు, గొడవలు పాల్పడతారు అని ఒక వ్యక్తిపై రౌడీ షీటర్, సస్పెక్ట్ షిటర్ గా పోలీసు రికార్డ్ లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుంది.ఎలాంటి అల్లర్లు జరిగిన, ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తాము అన్నారు.మీ ఇంటికి ఎన్నికల సమయంలో, ఇతర అత్యవసర సమయంలో పోలీసు వారు వచ్చి దర్యాప్తు చేస్తున్నారు అంటే మీకు చెడు పేరు వస్తుంది అన్నారు. యువత ఒక్కసారి కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో, విదేశాలకు వెళ్లే విషయంలో, పాస్ పోర్ట్, విసా పొందే విషయంలో పోలీసు అనుమతులు ఇవ్వబడవు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.మహిళలను గౌరవించాలి, మహిళా రక్షణలో చట్టాలు బలోపేతం చేయబడ్డాయి, మహిళలను, పిల్లలను వేదిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుంది అన్నారు.ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయి, లాటరీ వచ్చినది, పిడిఎస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దు. పేకాట, బెట్టింగ్ లాంటి, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు. వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలన్నారు.

# నిరుపేదల అకలి తీర్చిది సన్న బియ్యం పథకం

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

### -6వ వార్డులో ఎమ్మెల్యే బిఎల్అర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లకు ఘన స్వాగతం

మిర్యాలగూడ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



నిరుపేదల అకలి తీర్చేందుకు ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా అందిస్తున్న సన్న బియ్యంపథకం దేశానికే అదర్శమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు.బుధవారం పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలోని రేషన్‌షాపు నెం-15, బాపూజీనగర్‌లోని షాపునెం: 34,నియోజకవర్గంలోని దామరచర్ల మండలంలోని వాడపల్లి, అడవిదేవులపల్లి మండల కేంద్రాల్లో ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినసన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు పనిచేస్తుందనిఅందుకు నిదర్శనమే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ చౌకదారాల దుకాణం వినియోగదారులందరికి ప్రతి నెల యూనిట్‌కిఅరు కిలోల చొప్పున పంపిణీ చేస్తుందన్నారు. దొడ్డు బియ్యం ద్వారా సాగిస్తున్న రేషన్ బియ్యం దందాలు అరికట్టేందుకు ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ప్రజలకు ఎంతో ఉపయోపగపడుతుందన్నారు. అర్హులైననిరుపేదలందరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజాపాలనకు అందరూ సహకరించాలన్నారు. అనంతరం పట్టణంలోని 6వ వార్డులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడునూకల వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే బిఎల్అర్, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌లకు భారీ ద్విచక్రవాహనాలతో ర్యాలీ, కోలాటలు, పూలు చల్లుకుంటూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్అర్,నూతనంగా ఎన్నికైన కేతావత్ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్లు హరిబాబు,జవహర్‌లాల్‌నాయక్, సీనియర్ నాయకులు దీరావత్ స్కైలాబ్‌నాయక్, మహబూబ్‌అలీ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, జానీ, నాగలక్ష్మి,నాయకులు అంబటి వెంకటకృష్ణ, పాతరబోయిన వెంకటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, పొదిల వెంకన్నయాదవ్, చల్లా వెంకన్నపాతూరి శరత్, అర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, సత్య నారాయణ,రేషన్ డీలర్లు నాగేశ్వర్ రావు, అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సమాజంలోని అన్యాయాలపై ధైర్య సాహసాలతో వీరోచితంగా పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఫొటోకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సాహసాలు, మొఘల్ పాలకులతో చేసిన పోరాటాలు , పోరాటం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఇప్పటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు.అప్పటి రోజుల్లో రాజ్యం స్థాపించేవారు సమాజం లోని అన్యాయాలను, అణచివేతను తొలగించి, సమాజం లో అందరికి సమన్యాయం చేస్తానని ప్రజలలో నమ్మకం కల్పించేవారని అలాంటి నమ్మకం ప్రజలలో సర్దార్ సర్వాయి పాపన్న కల్పించి రాజ్యంలను స్థాపించి సమ సమాజ స్థాపన కోసం కృషి చేసారని, మొఘల్ రాజైనా ఔరంగజేబ్ కి వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న వీరోచితంగా పోరాడి ప్రజల మన్ననలు పొందారని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ 10 మందికి సహాయం చేయాలని సమాజం లోని పేదరికం నిర్మూలించుటకై,సమాజం లో ప్రతి ఒక్కరికి సమానత్వం కల్పించుటకు అలాగే ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించాలని అన్నారు.ప్రస్తుత సమాజం లో పోటీ పడే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకి నైపుణ్యం తో కూడిన విద్యను భోధించి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు..ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్,లత, జగదీశ్వర్ రెడ్డి, కుల సంఘ పెద్దలు, పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని పలువురు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలను అమలులో అర్హుల నుంచి బిజెపి ఆధ్వర్యంలో అల్లందేవిచెర్వు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కాని హామీలను గుర్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం సరికాదన్నారు. నాయకులు డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్క పథకాన్ని సైతం పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. మండల వ్యాప్తంగా ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలపై అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం.. ఆ తర్వాత ప్రభుత్వ అధికారులకు సమర్పించడం జరుగుతుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బచ్చునగోని దేవేందర్ యాదవ్, జక్కలి రాజు యాదవ్, భాస్కర నర్సింహ, వంగరి రఘు, సంపతి సుధాకర్‌రెడ్డి, బూత్ కమిటీల అధ్యక్షులు సుర్వి సురేష్‌గౌడ్, వంటల గణేష్, గోదుమగడ్డ జంగారెడ్డి, నెల్లికంటి శ్రీశైలం, నెల్లికంటి నర్సింహ, గజం భద్రయ్య, మెగావత్ చందర్, బండమీది కిరణ్, సుర్వి లింగస్వామి, గోదుమగడ్డ వెంకట్‌రెడ్డి, ఈదుల కిరణ్, ముక్కర్ల లింగస్వామి, అంతటి శివకుమార్, నర్రి నర్సింహ, కోడూరు బీరప్ప, ఎలిమినేటి రాజేందర్‌రెడ్డి, సుర్వి వినయ్, మెగావత్ సంతోష్, మెగావత్ రాజు, అన్యాలపు లింగస్వామి, ఎలిజాల శ్రీను, గుండె మల్లేశం, శివమని, బోడ శివ తదితరులున్నారు

# సన్న బియ్యం పేదల ఆకలి తీర్చే పథకం

**- డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు మున్నూర్ అలీ**
*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్నబియ్యం పేదల ఆకలిని తీర్చే పథకమని జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీఉపాధ్యక్షులు ఎస్.కె.మున్నూర్ అలీ అన్నారు. బుధవారం పట్టణంలోని 25వ రేషన్ షాపులో సన్న బియ్యం వంపిణీ కార్య క్రమంలో భాగంగా ఆయన స్థానిక డీలర్‌చంద్రకళతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి, అభివృద్ధి ప్రదాత, పౌరసరఫరాలు, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చి త్రపటాలకు లబ్ధిదారులతో కలిసి పా లాభిషేకం నిర్వహించి రేషన్ వినియోగదారులకు



సన్న బియ్యంతోపాటు స్వీట్లను వంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయ న మాట్లాడుతూ రేషన్ కార్డుల ద్వారా గతంలో ఇస్తున్న దొడ్డు బియ్యం పేదలు తినలేక పోతున్న విషయం గుర్తించిన ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మ ంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నేతృత్వంలో సన్న బియ్య ం పంపిణీ చేయడం ఎంతో మంది పేద ప్రజలు హర్ష ం వ్యక్తం చేస్తున్నారన్నారు. కేవలం పేదలను ఆదుకోవడమే కాకుండా సన్న బియ్య ం సాగును ప్రోత్సహిస్తూ రైతులకు రూ.500లు బోనస్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. త్వరలోనే రేషన్ కార్డులేని అర్హులైన పేద లందరికీ కొత్త కార్డులు ప్రభుత్వం అందించనున్న ందని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక సమస్యలతో ఉన్నా ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగురాలు పెండ్ర వెంకటరమణ, వెంకమ్మ,పిట్టల బతుకమ్మ, గృహలక్ష్మి,తాటి రమణ,శ్రీలత,జయశ్రీ, సురేష్,నాగమణి, వెంకటేష్,స్వాతి, వీరబాబు, శ్రీను,నర్సమ్మ,లింగయ్య ,రాజేష్ తదితర రేషన్ వినియోగదారులు పాల్గొన్నారు.

## వైభవంగా కోదండరాముని 25వ వార్షికోత్సవం

*నేరేడుచర్ల ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం కందుల వారి గూడెం గ్రామంలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో బుధవారం వేదమంత్రాలతో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో 25వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అన్నం బొట్ల ఫణి కుమార్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ స్వస్తివాచనం మంట పారాధన మూలవర్యులకు ఉత్స వ విగ్రహాలకు స్నప నాభిషేకం పట్టు వస్త్రాలతో పుష్పమాలలతో అలంకరణ అష్టోత్తర ధూప దీప నైవేద్యాలు మంగళ నీరాజన మంత్రపుష్పాది కార్యక్రమాలు నిర్వహించారు, ఖమ్మం వాస్తవ్యులు సుందరకాండ శ్రీనివాస్ చే హనుమాన్ చాలీసా దివ్య పారాయణం చేశారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బైరెడ్డి బక్కి రెడ్డి మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి అలివేలు మలిగిరెడ్డి సందీప్ రెడ్డి బైరెడ్డి రవీందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఉపేంద్ర చారి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలి

**- సిపిఎం నాయకుల డిమాండ్**
*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*



హైదరాబాద్ నగరంలో ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకే ఉంచాలని పట్టణ సిపిఎం కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సెంట్రల్ యూనివర్సిటీ భూములు రక్షించాలని కోరుతూ రాస్తారోకో, ధర్నా నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలు యూనివర్సిటీకే ఉంచాలని ప్రభుత్వం వాటిని ఇతర అవసరాలకు ఉపయోగించే విధంగా తీసుకున్న నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఉన్న సమయంలో కేటాయించిన భూములను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేరే వర్గాలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడంవెంటనే మానుకోవాలని కోరారు. భూముల విషయంలో ఆందోళన చేస్తున్న పార్టీ, విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని, ప్రజాస్వామ్యంలో వామపక్షవాదులు ప్రజా సంక్షేమం కోసం, విద్యార్థుల కోసం ఉద్యమాలు చేయడంలో వెనకడుగు వేయరని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దుగ్గి బ్రహ్మం,శీలం శ్రీను,ఎలక సోమయ్యగౌడ్, పాశం వెంకటనారాయణ, తుమ్మకొమ్మ యోనా,రేపాకుల మురళి,చిన్నం వీరమల్లు,తురక వీరయ్య,వంగ వెంకటి,గణపవరపు శ్రీను,ముసిని శంభయ్య, వేణు,శంభయ్య, ఇంటి తిరపయ్య,ఉప్పతల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారి సన్నిధిన ఘనంగా అర్చనలు, అభిషేకములు



*మేళ్లచెరువు ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవారం సందర్భంగా శ్రీగణపతిస్వామి వారి సన్నిధిన సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, కీర్త నలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజి వెం కటనారాయణ,వామదేవశివాచార్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సన్నబియ్యంతో పేదల కుటుంబాలలో వెలుగు



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కా ంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ పథకంతో పేద కుటుంబాల్లో వెలుగు నింపే విధంగా ఉందని మాజీ టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్‌పాషా, జిల్లా నాయకులు గెల్లి రవిలు అన్నారు. 22వ వార్డులో రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేసి మాట్లాడుతూ ఈనెల 1న హుజూర్‌నగర్‌లో ప్రారంభమైన ఈ పథకం ఎంతో మంది పేదలకు వరమని అన్నారు. రేషన్ కార్డులు లేని వారికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చి పేదలందరికీ రూపాయికే సన్న బియ్యం కిలో చొప్పున ప్రతి లబ్ధిదారుడికి 6 కేజీలు అందించడానికి ప్రభుత్వం కృషి చేసు ్తందన్నారు. ఈ కార్యక్రమంలో అమరబోయిన సతీష్,సమ్మెట సుబ్బరాజు,పెండ్యుర్తి భాస్కర్,జంజిరాల సైదులు,ఎర్రంశెట్టి పిచ్చయ్య,మమత,రామ్మూర్తి, సుగుణ,యూసుఫ్, సీతమ్మ,యాదమ్మ, నాగన్న,రాములు,చారి తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామీ హింద్ సేవలు అభినందనీయం




*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ప్రాంతంలో పేద ముస్లిం కుటుంబాలకు ఆర్థిక చేయూత అందిస్తూ వారికి జీవనోపాధి కల్పించేందుకు కృషి చేస్తున్న జమాతే ఇస్లామీ హింద్ సేవలుఅభినందనీయమని సామాజిక సేవ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలో జమాతే ఇస్లామీ హింద్ ద్వారా పలు కుటుంబా లకు నిత్యావసర వస్తువులు అందించారు. ఇప ్పటి వరకు కొన్ని వందల కుటుంబాలకు ఆర్థికంగా చేయూత అందిస్తూ సంస్థ వారిని ఆదుకో వడం పట్ల అన్ని కుటుంబాలవారు కృతజ ్ఞతలు తెలుపుతున్నట్లు సంస్థ అధ ్యక్షులు మజీద్ తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు జానిమియా,వెంకటరెడ్డి, నవాబ్ జానీ,నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహ ప్రారంభ కరపత్రాల ఆవిష్కరణ



*హుజూర్‌నగర్‌టౌన్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త*

ఈనెల 11న హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని చింతలపాలెం మండలం గుడిమలా ్కపురం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బా బూ జగ్జీవన్‌రామ్ విగ్రహాల ప్రారంభంతోపాటు ఆరోజు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పలువురు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జ్ బచ్చలకూరిప్రసాద్ కోరారు. బుధవారం పట్టణంలోని రహదారి బంగ్లా ఆవరణలో కార్యక్రమ కరప త్రాలను పలువురు ఎమ్మార్పీఎస్ ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగతోపాటు పలువురు రాష్ట్ర నాయకులు పా ల్గొంటారని నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు వేలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామ ప్రభాకర్,ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ,మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు,ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు చింతి ర్యాల నాగయ్య, నాయకులు మీసాల కిరణ్‌కుమార్,గుండెపంగు బాబు,కె.ప్రశాంత్,ఇరుగు బాబు,కస్తాల వెంకటేశ్వర్లు,మంద వెంకటేశ్వర్లు,మంద నాగరాజు,సోమప ఒగు రవీందర్,పల్లె క్రాంతి,పిడమర్తి వెంకటనారాయణ,కస్తాల నగేష్,మెరిగ వంశీ,మెరిగ రవి,బరిగెల ఏసుపాదం ,మీసాల సాత్విక్,చినపంగు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 2:*

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అంతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పీక్లా నాయక్ తండా లో ప్రజలకు సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. అనుమానితులు కాల్ చేస్తే బ్యాంక్ వివరాలు, తదితర వాటిని తెలియజేయవద్దన్నారు. ఫోన్ లలో ఓటీపీ , పే టి యం, గూగుల్ పే , ఈ కేవైసి అప్ డేట్ అడిగితే చెప్పకూడదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనపుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు..ఈ కార్యక్రమంలో



పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు..

# చట్టాలపై అవగాహనతో

# ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవించాలి

**పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమ**

**ప్రారంభోత్సవంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సిం**

మునగాల ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ప్రజలందరికీ పోలీస్ సేవలు అందించడంతో పాటు ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించేందుకు, సైబర్ నేరాలు ఆన్ లైన్ మోసాలు, హత్యలు,ఘోరాలు పోలీస్ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సూర్యాపేటజిల్లాలో పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లాఎస్పీ నర్సింహ తెలిపారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని కలకోవ గ్రామంలో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు కూడా పోలీసు శాఖను పోలీసు సేవలను అతి చేరువ చేయడం, పౌరులు ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకునేలా చట్టాల గురించి వివరించారు.పోలీసులు ప్రజల రక్షణ భద్రత కోసం అని తెలియపరిచారు. అవగాహన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల పై, ఇతరుల ఆస్తులపై దాడులు చేయవద్దు అని తెలపడం, సమాజంలో అవగాహన లోపం వల్ల నేరాలకు పాల్పడి జీవితాలను జైలుపాలు చేసుకోవద్దు అన్నారు.



గ్రామాల్లో అలజడి వాతావరణం, సమస్యలు సృష్టించే వారిలో మార్పు తీసుకురావడం, సామాజికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని నిర్మూలించడం కోసం, తద్వారా గ్రామాల్లో శాంతియుత వాతావరణం కల్పించి పోలీసు సేవలు అందించడం ఈ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ఉద్దేశం అని అన్నారు. దీని కోసం గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను సమర్థవంతంగా పని పని చేస్తూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా సర్కిల్ పరిధిలో ఒక పోలీసు స్టేషన్ పరిధిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో డిఎస్పి పై స్థాయి అధికారి అందుబాటులో ఉండేలా చూస్తూ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నేరాల్లో చిక్కుకోవడం వల్ల యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో విదేశాలకు వెళ్లే విషయంలో పై చదువుల విషయంలో సమస్యలు వస్తాయి. ఏ వ్యక్తి పైన అయినా ఒకసారి రౌడీ షీట్ సస్పెక్ట్ షీట్ లాంటిది నమోదైతే జీవితాంతం ఆ మచ్చ అలాగే ఉంటుంది. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలకు పాల్పడే చర్యలకు జీవితకాలం జైలుకు వెళ్ళాల్సి వస్తుంది. మహిళల పట్ల, పిల్లల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయి. రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలి, అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగం తో, నిరక్ష ్యంగా వాహనాలు తొలడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసాల బారిన పడి డబ్బు కోగొట్టుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత మంచి భవిష్యత్తును కోల్పోతుంది.ఇలాంటి అంశాలు వివరించడం కోసం పోలీసు మరింతగా ప్రజలకు చేరువ కావాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. చెడు నడవడిక, చెడు ఆలోచ ఉన్నవారిలో మార్పు తేవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఎస్సై ప్రవీణ్ కుమార్, ట్రైనీ ఎస్సై గోపాల్ రెడ్డి, ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి పోలీస్ సిబ్బంది, గ్రామంలోని రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ... కల్తీ...

**- హోటళ్ళు, రెస్టారెంట్లపై కరువైన అధికారులు నిఘా**

**- జోరుగా కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు**

**- ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు**

కొత్తగూడెం, ఏప్రిల్ 2 - ప్రభాతవార్త:

కల్తీ... కల్తీ... ఇప్పుడు ఈ మాట వినపడని చోటు లేదని చెప్పక తప్పదు... ఎందుకంటే వ్యాపారస్తులు అక్రమంగా డబ్బులు సంపాదించడానికి... ప్రస్తుతం పెరిగిన ధరలకు సరుకులు తెచ్చి తక్కువ ధరలకు విక్రయిస్తే ఏం లాభం వస్తుందని అనుకుంటున్నారో ఏమో తెలియదు కానీ... నాణ్యతకు తిలోదకాలు ఇస్తూ.. కల్తీ సామ్రాజ్యాన్ని పెంచి పోషిస్తున్నారు. ఆకలి వేసిన వారికి ఏది పెట్టినా తినేస్తార న్నట్లుగా... బయట దొరికే ఆహార పదార్థాలు , హోటళ్లలో ఉండే ఆహార పదార్థాలు అసలు ఎలా తయారు చేస్తారు... నాణ్యత ప్రమా ణాలు పాటిస్తున్నారా లేదా అని కూడా చూడ కుండా ప్రజలు వాసన చూసి తినేస్తుంటారు... ఇదే అదునుగా భావించిన కొత్తగూడెంలోని హోటళ్లు, తోపుడు బండ్ల వ్యాపారస్తులు కల్తీ చేసి మరీ విక్రయాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా పాల్వంచలోని ఓ స్వీట్ షాపులో కేక్‌లో బొద్దిక రావడం, మురుకులు, అప్పడాలలో కీటకాలు అవశేషాలు ఉండటం పరిపాటిగా మారింది. అందుకే ఏం కొనాలన్నా, ఏం తినాలన్నా ప్రజలు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి...

కల్తీ ఆహార పదార్థాల విక్రయాలు ప్రజల ఆరోగ్యాన్ని పీల్చి పిప్పి చేస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో త్రాగే మంచినీళ్ళు, పాలతో పాటు చివరకు ఐసముక్కలు తయారు చేసే వరకు కల్తీ వస్తువులను తయారు చేస్తూ అందిన కాడికి దోచుకోవడమే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. వీటిని నియంత్రిం చాల్సిన అధికార యంత్రాంగం నిద్రమత్తులో జోగుతుందున్న ఆరోపణలు ఉన్నాయి. ప్రధానంగా వేసవి సీజన్ ప్రారంభం కావడంతో శీతల పానీయాలు, పండ్ల రసాలు తయారు చేసే కేంద్రాల వద్ద దర్జాగా కల్తీ పదార్థాలను వినియోగిస్తున్నా అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు. దాబాల్లో రెస్టారెంట్లపై నిఘా లోపించడంతో కల్తీ నూనె ఇతర నిత్యావసర సరుకులను వినియోగిస్తున్నారు. యూరియాతో పాలు, ఇనుప రస పౌడర్తో టీపొడి, ఇటుక పొడితో కారం, బట్టల సోడాతో చెక్కర, మెటా నిల్తో పసుపు పౌడర్, జంతువుల కొవ్వుతో వంట నూనెలు, నాసిరకం వస్తువులతో అల్లం, వెల్లుల్లి పేస్ట్ డూబ్లికేట్ ఇంజన్ ఆయిల్స్ తో సర్వం నిత్యావసర సరుకులు కల్తీ అవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్నా... కల్తీ సరుకుల తయారు చేసే అక్రమార్కులపై కొరడా ఝు లిపించాల్సిన సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. దీంతో ఏది కల్తీనో, ఏది అసలిదో గుర్తుపట్టలేని తరహాలో నాణ్యత ప్రమాణాలు కలిగిన బ్రాండెడ్ సరుకులను తలపించే తరహాలో ప్యాకెట్లను తయారు చేసి కల్తీ వస్తువులను జోరుగా విక్రయిస్తున్నారు.

## నాణ్యత గాలికి....

నిప్పుల కొలిమిగా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో దాహార్తిని తీర్చుకోవడానికి ప్రజలు శీతన పానియాల కేంద్రాలను ఆశ్రయి స్తున్నారు. ఇక్కడే అసలు సమస్య, కల్తీ వ్యవహా రాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఐస్ను తయారు చేయడానికి ఉపయోగించే నీరును సైతం శుభ్రం చేయకుండానే వినియోగిస్తున్నారు. పాచిపట్టిన పైపుల్లో నీరు, తుప్పు పట్టిన నీరు, యేండ్ల తరబడి నుంచి శుభ్రం చేయని యంత్రాల ద్వారా తయారు చేస్తున్న ఐస్, ఆరోగ్యపరంగా మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. అప్పటికప్పుడు కాస్తంత చల్లదనం నుంచి కానీ, దీర్ఘకాలికంగా అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. ఇంతటి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్నా ఐస్‌కంపెనీలతో పాటు శీతల పానీయాలు, జ్యూస్లను తయారు చేసే సందర్భం లో కల్తీ పదార్థాలను కలుపుతూ కొంతమంది వ్యాపారస్తులు అందిన కాడికి ప్రజల నుంచి దోచుకుంటున్నారు.ఈ రోజు తయారు చేసిన జ్యూస్ మిగిలిపోతే దానిని ఫ్రిజ్‌లోనే ఉంచి మరుసటి రోజు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. వాసన రాకుండా రసాయనాలు కూడా కలిపేస్తు న్నట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఇక మిర్చీ బండ్లు, పునుకులు, నూడిల్స్ పాయింట్ల వద్ద అసలు వారు ఏనూనె వాడుతున్నారు,... వాడిన నూనెనే వాడుతున్నారా అనేది చూడా ల్సిన అధికారులుఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

## అధికారుల ఉదాశీన

ప్రజారోగ్యం, ఆరోగ్య భద్రతపై దృష్టి సారించాల్సిన అధికార యంత్రాంగం ఉదాశీ నంగా వ్యవహరిస్తుం డడంతో కల్తీ పాల వ్యా పారం యాదాద్రి జిల్లాలో జోరుగా కొనసాగుతుంది. గతంలో అనేకచోట్ల కల్తీ పాలను అమ్ముతూ పట్టుబడిన వ్యక్తినే తిరిగి కల్తీపాలు తయారు చేస్తూ అడ్డంగా దొరికిపోతున్న సంఘటనలు జిల్లాలో తరుచూ చోటుచేసుకుం టూనే ఉన్నాయి. బురిడి కొట్టిస్తున్న వ్యాపారస్తులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే. అసలు కొత్తగూడెంలో ఆహార తనిఖీ అధికారులు ఉన్నారా లేరా..? ఉంటే వరుస సంఘటనలు జరుగుతున్నా కానీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, అసలు ఆహార తనిఖీ అధికారులు ఉంటే కల్తీలు జరిగే అవకాశం ఉండదు కదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కొత్తగూడెంలోని అన్ని హోటళ్లు, తోపుడు బండ్లు, జ్యూస్ పాయింట్లు అన్నింటిని తనికీలు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వం భూమి అమ్మాలన్న ఆలోచన మార్చుకోవాలి



మునగాల ఏప్రిల్ 2 ప్రభాతవార్త

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం అమ్మాలని ఆలోచనను విరమించుకోవాలని పిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుర్రి. శ్రీరాములు మాట్లాడుతూ యూనివర్సిటీ భూములు అమ్మాలని నిర్ణయం చేయడం తగదన్నారు. అటవీ సంపద తగ్గించే విధంగా రాత్రికి రాత్రే జెసిబిలు పెట్టి నాశనం చేయడానికి ఖండించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు దేవరం వెంకటరెడ్డి గ్రామ శాఖ కార్యదర్శులు గడ్డం వినోద్ కిన్నెర వెంకన్న దేవరం శ్రీనివాసరెడ్డి నెమ్మది. ముత్తయ్య లవంగి గోపాలం ఇటికాల వెంకులు తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలి



కోదాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి మిల్లర్ల దోపిడీ నుంచి రైతులను కాపాడాలని అఖిలపక్ష రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో సూర్యనారాయణకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ క్వింటాకు 2400 ధర చెల్లించి కొనాల్సిన ధాన్యాన్ని మిల్లర్లు కుమ్మక్కై కేవలం 2000 రూపాయలకే కొనుగోలు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బోరాలలో రైతులు తీసుకువస్తున్న ధాన్యానికి 70 కేజీల చొప్పున లెక్క కట్టి కేజీ కటింగ్ తీయడంతో పాటు అదనంగా 5 కేజీల కటింగ్ చేస్తున్నారని అన్నారు. అంతేకాకుండా హమాలీలు, గుమస్తా చార్జీల పేరిట బస్తాకు 17 రూపాయలు చొప్పున ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అదేవిధంగా మిల్లర్లను పిలిచి రైతులకు నష్టపోకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అ ఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొల్లు ప్రసాద్, దొడ్డ వెంకటయ్య, బద్దం వెంకటరెడ్డి, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, ధరావత్ రాముజీ, గోపి, ఉదయగిరి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం నిరుపేదల ఆత్మ గౌరవ పథకం

చింతలపాలెం ( ప్రభాత వార్త) ఏప్రిల్ 2:



మండలంలోని గుడిమల్కా పురం గ్రామంలోని బుధవారం రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ తహసీల్దార్ సురేందర్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిశేకం నిర్వహించారు.. పలువురు నాయకులు మాట్లాడుతూ సన్న బియ్యం పథకంతో పేద ప్రజలు కడుపు నిండుతుందని, సన్నబియ్యం నిరుపేదల ఆత్మ గౌరవ పథకం అని ఈ పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు.. రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ ధనవంతులు తినే నాణ్యమైన సన్న రకం బియ్యం అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.. . కార్యక్రమంలో నందిరెడ్డి ఇంద్రారెడ్డి, దేవీరెడ్డి లక్ష్మారెడ్డి, వేములూరి రంగాచారి, గోపిరెడ్డి నాగార్జునరెడ్డి, అనురాధ, మందా ప్రసాద్, ఏడుకొండలు, బాలిరెడ్డి, హుస్సేన్, రాజు, దోర్సల కృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, రాజా, జగన్మోహన్ రెడ్డి, లావుడియా పెద్దబాలు, గోవిందరెడ్డి, రోషిరెడ్డి, తుఫాన్, పోలోజు మహేష్, షబ్బీర్, పూజా బేబీ రాణి పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవాన్ని పెంచేలా సన్నబియ్యం పంపిణీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పేదవాడి ఆకలి తీర్చే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని ఏపీసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట మండలం కుప్పిరెడ్డిగూడెం, కేటీ అన్నారం, కాసరబాధ, కేసారం,ఇమాంపేట, సూర్యాపేట పట్టణంలో కుడ కుడ,దురాజ్ పల్లి రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పథకం పంపిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ప్రజల హృదయాల్లో నిలిచిపోయి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని దీనివల్ల బడుగు బలహీన గిరిజన మైనార్టీ పేద ప్రజలకు మూడు పూటల కడుపు నింపే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిందని త్వరలో 10 లక్షల మందికి రేషన్ కార్డులు అర్హులైన వారికి గృహాలు ప్రజా పాలనలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారని దీనివల్ల పేదల అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అన్నబియ్యం



వృత్తిదారులు తీసుకొని తమ ఆనంద వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి పేదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో రకంగా సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. సన్న బియ్యంతో ప్రతి పేద వాడి కళ్ళలో ఆనందం చూడగలుగుతున్నామని ఇది ప్రజా పాలన, ప్రజా ప్రభుత్వమని పేదవారిని ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోతి గోపాల్ రెడ్డి, మద్దే బోయిన శ్రీనివాస్, అంజిరెడ్డి,వేములకొండ పద్మ, ఎలిమినేటి అభినయ్, తన్వీర్, చంచెల నిఖిల్ నాయుడు, నర్సింగ్ మహేష్ గౌడ్, గొర్ల గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ లోని భూముల వేలం పాటను ప్రభుత్వం నిలిపివేయాలి

తుంగతుర్తి. ఏప్రిల్ 2. ప్రభాతవార్త



హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీలో భూముల వేలం పాటను రాష్ట్రప్రభుత్వం ఆపివేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారంమండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములను వేలంపాట వేయడం సరి అయినది కాదని అన్నారు. భూమి వేలం పాటను విరమించుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పల్లా సుదర్శన్ ,ముత్తయ్య, వెంకన్న ,సోమయ్య ,యాదగిరి ఎల్లయ్య ,లింగయ్య ,సుశీల ,చంద్రు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రస్తుత సమాజంలో అందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ టి. లక్ష్మీ నారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు ఈరోజు సూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు, సైబర్ అవగాహన దివాస్ సందర్భంగా, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, ప్రస్తుతం జరుగుతున్న బెట్టింగ్ యాప్స్ స్కాం, ఇంపర్సోనేషన్, ఫేక్ ఐపిఎల్ టికెట్ బుకింగ్ వంటి సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సైబర్ అవగాహన దివాస్ సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ వారు అందరూ సైబర్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, వాట్సాప్ లో వచ్చిన ఏ పీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోకూడదని, లోన్ తీసుకోకూడదని, క్రెడిట్ కార్డు మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు . సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930, సైబర్ క్రైమ్ వెబ్సైట్ ను సంప్రదించాలని, పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. అనంతరం సూర్యాపేట టౌన్ ఎస్ఐ వి ప్రవీణ్ గారు మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వాడకంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఎడల సైబర్ క్రైమ్ మోసాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ స్కూల్ ఉపాధ్యాయులు , విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



రాష్ట్రంలో అభివృద్ధి పేరుతో దేశ రక్షణావసరాల పేరుతో విధ్వంసానికి గురికాబోతున్న వికారాబాద్ జిల్లా దామగుండం అడవులను పరిశ్రమల పేరుతో హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ తో కూడుకున్న కంచ గచ్చిబౌలి అడవులను విధ్వంసం చేయకుండా పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ డిమాండ్ చేశారు. హెచ్ సి యూ భూములు ప్రైవేట్ వ్యక్తుల పరం కాకుండా కాపాడిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము అన్నారు. పలువురు నాయకులు చేసిన అన్ని ఆక్రమణల నుండి ప్రభుత్వ భూములను రక్షించాలని ఆయన కోరారు .కంచగచిబౌలి ప్రాంతం లో వన్య ప్రాణులను కాపాడాలని కోరారు.దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అడవులను ధ్వంసం చేసిన పార్టీలు ఈరోజు తమ రాజకీయ క్రీడలను కొనసాగిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టే చర్చలు, చర్యలు చేపడుతున్నారని ఇది సరైనది కాదని ఆయన హితవు పలికారు. అడవులరక్షణ, వన్యప్రాణుల, రక్షణ ప్రభుత్వ భూములరక్షణ గుర్చి మాట్లాడే అర్హత బీజేపీ, బిఆర్ఎస్.లకు లేదు అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో పాలనలో వున్నవారు పార్కులను అడవులను కాపాడాలని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మిన భూములను అన్నింటిని వాస్తవాలను నిగ్గుతేల్చి డి మార్కెట్ చేసి రెవెన్యూ రికార్డులను చట్టబద్ధత చేయడం ఒక పని అయితే దాని ఆనుకో ఆనుకొని ఉన్నటువంటి అడవి కాపాడుట మరొక పని అని ఈ రెండింటిని సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం చేయాలని ఆయన కోరారు.

# మిర్యాల దేవాలయ మాన్యం భూముల వేలం

..నూతనకల్.. ఏప్రిల్ 02 ప్రభాత వార్త

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ మాన్యం భూముల(100.20 గుంటలు) వేలంపాటను బుధవారం ఎండోమెంట్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామానికి చెందిన దరిపెల్లి వెంకన్న ఐదు లక్షల రూపాయలకు వేలం పాట పాడి కౌలు హక్కులను పొందినట్లు ఎండోమెంట్ అధికారి కుశలయ్య తెలిపారు.రెండు లక్షల రూపాయల చొప్పున డిపాజిట్ చేసి వేలంపాటలో ముగ్గురు వేలం పాట దారులు పాల్గొనగా అత్యధికంగా 5 లక్షల రూపాయలు పాట పాడి వెంకన్న కౌలు హక్కులను పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచంద్రరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దరిపల్లి వీరన్న, నాయకులు అనంతల శ్రీనివాస్, మన్యం దశరథ,గుణగంటి వెంకన్న,కనకటి పల్ల వెంకన్న, కనకటి నగేష్,ఇరుగు కిరణ్ కుమార్,యామగాని రమేష్,కాస శంకర్,మాతంగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి

తుంగతుర్తి. ఏప్రిల్ 2. ప్రభాతవార్త



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మించిన జిల్లా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని 365 జాతీయ దారి పక్కన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ట్యాంక్ బండి పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పులుసు వెంకటనారాయణ గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, కొల్లు చిన్ని గౌడ్, పొదిల శ్రీరాములు గౌడ్, కునియాత్ నవీన్ కుమార్, గుండ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, తునికి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, తాడూరి సైదులు గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, పొడేటి రావణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ 315 వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ బహుజన సామాజిక న్యాయం కోసం కృషిచేసిన గొప్ప బహుజన వీరుడని అన్నారు . దళిత బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన మహనీయుడు సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ ,దాసరి శ్రీను , రాంబాబు ,అశోక్ యాదవ్ ,శంకర్ ,మాచర్ల అనిల్ ,ఎండి అబ్దుల్ ,కటుకం వెంకటేశ్వర్లు ,కడకం సూరయ్య ,బొంకురి నాగయ్య, ఎంబిసిడిక్ ,పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# డి.ఎస్.పి రవికుమార్ ను సస్పెండ్ చేయాలని ధర్నా రాస్తా రోకో

.నూతనకల్.. ఏప్రిల్ 02 ప్రభాత వార్త.



.ఇటీవల మండల పరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య హత్య కేసులో సస్పెండ్ అయిన డిఎస్పి రవికుమార్ ని ఐజి కార్యాలయానికి అటాచ్ చేసినప్పటికీ తిరిగి డిప్టేషన్ మీద సూర్యాపేట జిల్లాకు రావడంతో వ్యతిరేకంగా బుధవారం మిర్యాల గ్రామస్తులు, మృతుడు చక్రయ్య కుటుంబ సభ్యులు డిఎస్పి రవికుమార్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్పీ రవికుమార్ ను సస్పెండ్ చేసే అంతవరకు ధర్నాను ఆపమని భీష్మించుకొని కూర్చున్నారు. సస్పెండ్ అయి ఐ జి ఆఫీస్ కు అటాచ్ చేయబడ్డ డి.ఎస్.పి మళ్లీ సూర్యాపేటకు రావడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే సస్పెండ్ చేయాలని భారీ ఎత్తున ధర్నా నిర్వహించడంతో కిలోమీటర్ మేరకు వాహనాలు నిలిచిపోయాయి.ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతో తుంగతుర్తి ఇన్చార్జి సిఐ రఘువీర్ రెడ్డి,స్థానిక ఎస్సై మహేంద్రనాథ్ లు పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పడంతో చక్రయ్య కుటుంబ సభ్యులు, మిర్యాల గ్రామస్తులు ధర్నాను విరమించారు

# టింబర్ డిపోలో అగ్నిప్రమాదం అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు

ప్రభాతవార్త ఏటూర్ నాగారం:

మండల కేంద్రంలోని టింబర్ డిపోలో అగ్ని ప్రమాదం బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు వెంటనే ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది టింబర్ డిపోలో నిలువ ఉన్న కలప కొంత భాగం ఖాళీ బూడిదైనది కాలిపోయిన కలప విలువ అధికారులు అంచనా వేస్తున్నారు అగ్ని ప్రమాదానికి గల కారణం అడవిలో వేసవిలో ఎరగడి పడడమే కారణమని భావిస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది



## మునిసిపాలిటీలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

మోత్కూర్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం లో నిర్మించిన నూతన రోడ్డుకు స్పీడ్ బ్రేకర్లు నిర్మించకపోవడంతో రోడ్డు ప్రమాదం జరుగుతున్నాయని మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుభయ్యని రాజు తెలిపారు. బుధవారం అయిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మోత్కూరు పోతాయి గడ్డ వద్ద, మరియు స్టేట్ బ్యాంకు వద్ద, పాత బస్టాండ్ ప్రాంతంలో, మరియు చెరువు కట్ట ప్రాంతంలో మరియు కొత్త బస్టాండ్ వద్ద. స్పీడ్ బ్రేకర్లు నిర్మించి ప్రమాదాలను అరికట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు, మరియు మున్సిపాలిటీ అధికారులను, ఆయన కోరారు నూతనంగా నిర్మించిన రోడ్డుపై వేగంగా ప్రయాణిస్తూ యువకులు, బైక్ లపై ఓవర్ స్పీడ్ గా ప్రయాణిస్తున్నారని,కావున స్పీడ్ బ్రేకర్ నిర్మించి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని కోరారు

## రేషన్ కార్డు ఉన్నవాళ్లు ఆదాయ ధ్రువీకరణ పత్రం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు.

బొమ్మలరామారం ఏప్రిల్ 2 ప్రభాతవార్త



:తెలంగాణ వచ్చిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం ఉన్నవాళ్లు కొత్తగా కుల ధ్రువీకరణ పత్రం కొరకు దరఖాస్తు చేసుకోవాల్సి న అవసరం లేదని స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహిఒచిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్నవాళ్లు తెలంగాణ వచ్చిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం ఉన్నవాళ్లు కొత్తగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాల్సి న అవసరం లేదని ఆయన అన్నారు.

## వైద్యాధికారిగా సంజయ్. త్రిపురారం.

ప్రభాతవార్త: త్రిపురారం



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైదాృధికారిగా డాక్టర్ మాలోతు సంజ య్ బుధవారం ఉద్యోగ బాధ ృతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ రమావత్ శంకర్ ఇన్ సర్వీస్ కోటాలో ప్రభుత్వ అనుమతితో ఉన్నత విద్యాభ్యాసం కోసం సెలవు పై వెళ్లడంతో ఆయన స్థానంలో వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేస్తున్న డాక్టర్ సంజయ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటేషన్ పై ఇక్కడ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో అందరికీ అందుబాటులో ఉంటూ పేదలకు మెరుగైన, నాణ్యమైన ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలకు చేరువ చేసే దిశలో పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను సిహెచ్ఓ మాతంగి వెంకయ్య ఆధ్వర్యంలోని వైద్య ఆరోగ్య సిబ్బంది అభినందించారు.

## మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి.

త్రిపురారం :ప్రభాతవార్త :

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష ృంగా జిల్లా పోలీస్ అధికారి శరత్ చంద్ర పవార్ సారధ్యం లో ఈనెల 5న జిల్లా పోలీస్ పె రేడ్ గ్రౌండ్( హెడ్ క్వార్టర్స్) లో నిర్వహినుంచనున్న "యువ తేజం" మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వై.ప్రసాద్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి నుండి డిగ్రీ, డిప్లో మా, ఐటిఐ నుండి బీటెక్ వరకు అన్ని అర్హతలు గల యువత ఫార్మా, ఐటీ,హెల్తే ర్, రిటైల్, బ్యాంకింగ్ తదితర రంగాలలో 1000 కంపెనీలు 2500 ఉద్యోగాల ఎంపిక కొరకు కేవలం అభ్యర్థులు తమ రెస్యూమ్ పది కాపీలతో పాల్గొనాలన్నారు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేకుండా,మీ అర్హతలను బట్టి అదే ప్రాంగణంలో అదేరోజు తుది ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నందున అర్హులైన అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు నిర్వహించే ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనాలన్నారు. జాబ్ మేళాలో పాల్గొనదలచిన అర్హులైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో అందజేస్తే వారి కొరకు వాహనాన్ని ఏర్పాటు చేసి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు తీసుకువెళ్లను




## ముగిసిన పది ప్రధాన పరీక్షలు

త్రిపురారం. ప్రభాతవార్త:



2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా బుధవారం సాంఘిక శాస్త్రం పరీక్షతో ప్రధాన పరీక్షలు ముగిసినట్లు ఎంఈఓ రవి నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంపాస్ నగర్ ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో 363 మంది విద్యార్థులకు గాను 358 మంది ఈ పరీక్షకు హాజరైనట్లు అని తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ కే.అరుంధతి పరీక్షల నిర్వహణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అందరి సహకారంతో 10 పరీక్షలు ప్రశాంతంగా ముగి శాయని, గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 89 మంది విద్యార్థులు వృత్తి విద్య పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

## ఆర్. యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ.

త్రిపురారం.ప్రభాతవార్త:



అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాల ఏర్పాటు కొరకు వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే ఆర్థిక సహాయం నిమిత్తం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణకు మండల పరిషత్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు తమ దరఖాస్తులు అంతర్జాలంలో నమోదు చేసిన అనంతరం అంతర్జాల దరఖాస్తు ఫారం తో పాటు అవసరమైన ధృవ పత్రాలను జత చేస్తూ నిర్ణీత సమయంలో హెల్ప్ డెస్క్ లో సమర్పించాలన్నారు.ఆమె వెంట కార్యాలయ పర్యవేక్షకులు అలుగుపల్లి దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, మహేష్ తదితరులున్నారు.

## సన్న బియ్యం పంపిణి

.మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాతవార్త.



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా తీసుకొని, పేదలకు కడుపునిండా మూడు పూటలు తినాలనే సదుద్దేశ్యం తో ప్రారంభించగ, బుధవారం నాడు మండలం లోని కన్నెకల్ గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని, టీ పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లోతహసీల్దార్ సురేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కన్నెకల్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకన్న యాదవ్, కొండేటి శంకర్, బోడ యాదయ్య, చింత రెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు.

మాడుగులపల్లి, ఏప్రిల్ 02ప్రభాత వార్త

మాడుగులపల్లి,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో, అద్దంకి నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పై ఎండల తీవ్రత దృష్ట్యా పాద చారులకు, వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజల, వేసవి దాహం తీర్చాలనే సదుద్దేశం తో చలివేంద్రాన్ని ఏర్పాటుచేయగా ఈ మంచి నీటి చలివెంద్రాన్ని ఎస్ ఐ క్రిష్ణయ్య చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో తిరుమల స్వామి, ఎమ్ పి ఓ సంగీత, మాడుగులపల్లి పంచాయతీ కార్యదర్శి ఖాసీం,కాంగ్రెస్ నాయకులు పుల్లెం ల సైదులు,ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

### ...బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

మోతె .. ఏప్రిల్ 2 ప్రభాతవార్త..



.ప్రధాని మోదీ అమలు చేస్తున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు భూక్యా శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమిలి ఎన్నికలు నిర్వహించడం ద్వారా దేశానికి, రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని, మోదీ పాలనలో ప్రపంచంలోనే మనదేశం శక్తివంతంగా ఎదిగిందన్నారు. రానున్న రోజుల్లో రాష్టంలో బీజేపీ గెలుపే లక్ష ృంగా ప్రతీ నాయకుడు, కార్యకర్త ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు

## ,సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### సైబర్ క్రైమ్ డిఎస్పి ఫణిందర్,,

క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 2 ప్రభాతవార్త.



: ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ డి.ఎస్.పి, సి హెచ్ ఆర్ వి, ఫణిందర్ సూచించారు, బుధవారం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ నకిలీ యాప్ల మూలంగా నగదు దోసుకుంటున్నారని వివరించారు, బెట్టింగ్ గేమ్ కు ముందుగా ప్రణాళిక బద్ధంగా రూపొందించుకొని యూజర్ల గెలుపును ప్రోత్సహిస్తారని తెలిపారు, ఒకవేళ డబ్బు గెలిచినప్పటికీ ఉపసంహరించుకోవడానికి అనుమతించని మోసపూరిత నియమాలను విధించి డబ్బు విత్ డ్రా చేసుకోకుండా చేయడం జరుగుతుందన్నారు, వాట్సప్, ఇన్స్టాగ్రామ్, ఈమెయిల్, ఫేస్బుక్ నకిలీ ఖాతాలు సృష్టించు వాటి ద్వారా టిక్కెట్లు ఆఫర్లు తక్కువ విక్రయిస్తున్నట్లు నమ్మిస్తారని పేర్కొన్నారు, ముందుగా కొంత డబ్బు తీసుకొని నమ్మించి ఇంకొంత మొత్తం డబ్బు కడితేనే టిక్కెట్లుస్తామని లేకుంటే చివరికి బ్లాక్ మెయిల్ చేస్తారని గుర్తు చేశారు, నేరస్తులు కొన్ని సందర్భాల్లో అత్యవసరంగా డబ్బులు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తూ ఉన్నతమైన కంపెనీ సమాచారం పొందేందుకు ప్రయత్నిస్తారని సూచించారు, ఈ క్రమంలో ఆదాయ పన్ను శాఖ పోలీస్ ఇతర శాఖల అధికార సంస్థల ప్రతినిధిగా నటించి జరిమానాలు పేరుతో మోసం చేస్తారని వివరించారు, ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్ఐ రంజిత్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వర రావు డాక్టర్ సరిత అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు,